ఈనాడు ప్రకాశం

మంగళవారం 29 ఆగస్టు 2017 | 16 పేజీలు



అవినీతి పుట్ట రిమ్స్

▸ కాంట్రాక్టు పోస్టులు అమ్మేశారు
▸ డైరెక్టర్‌పై డీఎంఈ విచారణ ▸ వేటుకు రంగం సిద్ధం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: రిమ్స్ ఆస్పత్రిలో కాంట్రాక్టు పోస్టులకు అభ్యర్థుల నుంచి రూ. లక్షల్లో వసూలు చేశారని డీఎంఈ కార్యాలయానికి అందిన ఫిర్యాదుతో విచారణ జరిపారు. సోమవారం వైద్యవిద్య డైరెక్టర్ డాక్టర్ ఎస్.సుబ్బారావు రిమ్స్‌కు వచ్చి ఎన్టీఆర్ వైద్యసేవ, మరో విభాగంలో ఇటీవల జరిగిన కాంట్రాక్టు నియామకాలపై విచారణ చేశారు. నిబంధనలు పాటించకుండా అభ్యర్థుల నుంచి డబ్బులు వసూలు చేసి పోస్టులు కట్టబెట్టారనేది ప్రధాన అభియోగం. దీనికి సంబంధించి డైరెక్టర్‌కు, అభ్యర్థులకు మధ్య జరిగిన సంభాషణ సెల్‌ఫోన్‌లో రికార్డు చేసి డీఎంఈ కార్యాలయానికి పంపినట్లు సమాచారం. ఇటీవల అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో మరో 30 పోస్టులను భర్తీ చేయడానికి బేరసారాలు మొదలు కాగా 'ఈనాడు'లో వచ్చిన కథనంతో వైద్యశాఖ మంత్రి కార్యాలయం ఓఎస్‌డీ స్పందించి ఆ పోస్టులకు ప్రభుత్వ అనుమతి ఇచ్చేవరకు నియామకాలు జరపవద్దని ఆదేశాలు ఇవ్వడంతో నిలిపివేశారు. 30 పోస్టులకు సంబంధించి కూడా లోపాయికారీగా ఒప్పందాలు జరిగినట్లు సమాచారం. మొత్తం మీద ఈ విషయం బట్టబయలు కావడంతో డీఎంఈ కార్యాలయం స్పందించి విచారణ చేపట్టింది. దీనిపై డైరెక్టర్ వల్లీశ్వరిని ఆ పోస్టు నుంచి తొలగించడానికి రంగం సిద్ధమైనట్లు సమాచారం. అంతేకాక రిమ్స్‌లో డైరెక్టర్ పాలన తీరుపై కూడా కొన్ని ఫిర్యాదులు ఉన్నతాధికారులకు చేరాయి. ఆస్పత్రికి వచ్చే కొంత మంది రోగులను, ఆపరేషన్ల కోసం, పరీక్షల కోసం మిగతా 11లో »



దండాలయ్యా.. కుండలరాయా..!

తరచి దర్శించాలే గానీ, ఎందెందు వెదికినా అందందు దర్శనమిస్తాడు విఘ్నరాజు. అందుకు నిదర్శనం ఒంగోలు కుమ్మరిపాలెంలో కుండలతో రూపొందించిన ఈ పర్యావరణ గణేశుడు. వైవిధ్యంగా.. విభిన్నమైన రంగులతో భక్తుల మనస్సు దోచుకుంటున్నాడు ఇలా.. అందుకే అంటారేమో.. గణపతి అనంత రూపుడని..

పాఠశాలల్లో ఇక 'మంత్ర'

◆ లోపాల సవరణకు ఏర్పాట్లు ◆ నెట్‌వర్క్‌ను బట్టి కనెక్షన్లు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న బయోమెట్రిక్ హాజరు విధానంలో లోపాల సవరణకు విద్యాశాఖ సన్నద్ధమైంది. ఇప్పటికే అమలులో ఉన్న సెంట్రల్ గుడ్ గవర్నెన్స్ యాప్ స్థానంలో 'మంత్ర' అనే కొత్తయాప్ ప్రవేశపెడుతున్నారు. దీనిపై మంగళవారం నుంచి డివిజన్ స్థాయిలో హెచ్‌ఎంలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. 29న ఒంగోలు డివిజన్, 30న పర్చూరు డివిజన్, 31న కందుకూరు, సెప్టెంబర్ 1న మార్కాపురం డివిజన్ హెచ్‌ఎంలకు శిక్షణ ఇస్తారు. పాఠశాలలకు అందజేసిన పరికరాలతో పాటు ఆయా డివిజన్ కేంద్రాల్లో జరిగే సమావేశాలకు హాజరుకావాలని కోరారు. కొత్త సాంకేతిక ఏజెన్సీ ప్రతినిధులు హాజరై మంత్ర యాప్ పనితీరును వివరిస్తారు. జిల్లాలోని 368 ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లో బయోమెట్రిక్ మిగతా 11లో »



పాల ముంచునా? నీట ముంచునా?

▪ ఒంగోలు డెయిరీకి అందిన రుణంలో రైతులకు ఇచ్చింది స్వల్పమే ▪ ఇంకా తొలగని అప్పుల కత్తి
▪ తాజాగా రూ. 15 కోట్ల రుణం కోసం దరఖాస్తు ▪ కొత్త ఎండీ సాయంతో వ్యాపారం పెంచే ప్రణాళికలు

ఒంగోలు

ఒంగోలు డెయిరీ విషయాలు జిల్లాలోని పాడిరైతులు రోజూ తమడైరీ(ధైనందిని)లో రాసుకునేంతగా సాగుతున్నాయి... నిండా అప్పుల్లో మునిగిన ఈ సంస్థ ఇప్పుడు వాటి నుంచి బయటపడేందుకు ముప్పుతిప్పలు పడుతోంది... ఈ నెలలో దక్కిన రూ. 5 కోట్ల రుణంలో రైతులకు ఇచ్చింది తక్కువే. తాజాగా మరో రూ. 15 కోట్ల రుణం కోసం దరఖాస్తు చేశారు.

విచారణకు కమిటీ...!

డెయిరీ రూ. 80 కోట్ల మేర అప్పుల్లో ఉందంటూ ప్రచారం జరుగుతోంది. అంత లేదు... అప్పు మొత్తం కలిపి రూ. 45 కోట్లకు మించదని పాలకవర్గం చెబుతోంది. ఈ లెక్కలనే తెదేపా జిల్లా అధ్యక్షుడు దామచర్ల జనార్దన్‌కు కూడా వివరించారు. అటు రైతులకు, పార్టీలోని ముఖ్యులకు కూడా ఎంత మేరకు అప్పుల్లో ఉందో తెలియని పరిస్థితి కనిపిస్తోంది. అసలు అప్పు ఎంత? ఎందుకు అప్పుల్లో మునిగింది? ఎప్పుడు, ఎక్కడ అప్పులు తీసుకున్నారు? ఎక్కడ లోపాలు జరిగాయి? గట్టెక్కాలంటే ఏం చేయాలి? అనే విషయాలపై స్పష్టత తీసుకువచ్చేందుకు పూర్తిస్థాయిలో విచారణ చేయించేందుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలోని ఓ నాయకుడి సిఫార్సు లేఖతో ప్రభుత్వానికి సమాచారమిచ్చి, సంయుక్త కలెక్టరు ఆధ్వర్యంలో విచారణ చేయించాలని ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీనివల్ల మిగతా 11లో »

››› రైతులకు ఇచ్చింది ఎంత...?

ఒంగోలు డెయిరీకి ఆంధ్రాబ్యాంకు ద్వారా ఈ నెల రెండో వారంలో రూ. 5 కోట్ల రుణం అందింది. దీన్ని రైతులకు పాల బకాయిలు, ఉద్యోగులకు వేతన బకాయిలు, విద్యుత్తు బకాయిలు చెల్లిస్తామంటూ తీసుకున్నారు. డెయిరీ పాలకవర్గం లెక్కల ప్రకారం రైతులకు రూ. 3 కోట్లు, ఉద్యోగులకు రూ. 40 లక్షలు, విద్యుత్తు బిల్లులు రూ. 50 లక్షలు చెల్లించామని చెబుతున్నారు. కానీ రైతులకు ఇచ్చింది రూ. కోటిన్నరకు మించదు. బకాయిలున్నప్పటికీ ఇప్పటికీ పాలు పోస్తున్న రైతుల బకాయిలు తీర్చేసి, పాలు పోయడం నిలిపివేసిన వారికి మాత్రం ఏప్రిల్, మే నుంచి ఉన్న బకాయిలను చెల్లించలేదని తెలుస్తోంది. ఉద్యోగులకు కూడా జూన్ నెలకు సంబంధించి అదీ నికర వేతనం మాత్రమే చెల్లించారు. ఇంకా జులై నెల వేతన బకాయిలు అలానే ఉంది. మరో వారంలో విద్యుత్తు బిల్లులు మరో రూ. 50 లక్షలు చెల్లించకుంటే మళ్లీ ఫ్యూజులు తీసుకెళ్లే పరిస్థితి వస్తోంది.

గల్లాపెట్టె ఖాళీ



- నిలిచిపోయిన చెల్లింపులు
- వెంటాడుతున్న ఆర్థిక లోటు
- మధ్యాహ్న భోజన బిల్లులకూ సమస్యే
- జమలు ఒక్క నెలకే రూ.179 కోట్లు.. ఖర్చు రూ.403 కోట్లు

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే

ఖజానాకు తాళం. ఎక్కడి బిల్లులు అక్కడే నిలిచిపోయాయి. ఆర్థిక లోటు పీడిస్తోంది. జమలు బాగా తగ్గిపోయాయి. చెల్లింపులు ఆగటం లేదు. ఆర్‌బీఐ డిపాజిట్ల నుంచి లోటును పూడ్చుకోవాల్సి వస్తోంది. ప్రతి నెలలోనూ ఇదే తంతు. జీఎస్టీ ప్రభావం కూడా తీవ్రంగా కనిపిస్తోంది. జీఎస్టీ తేడాల నేపథ్యంలో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు సకాలంలో విడుదల కావటం లేదు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల వాటా నిధుల్లో తేడాలొచ్చేస్తున్నాయి. లక్ష్యాలను సాధించాలని ఒకవైపు పరుగులు తీయిస్తూ మరో వైపు చెల్లింపులు పూర్తిస్థాయిలో నిలిపివేశారు. బిల్లులకు చెల్లింపుల్లేక గుత్తేదారుల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. ఖాతాలు చెల్లింపుల విభాగం పరిధిలో రూ.150 కోట్ల వరకు నిలిచిపోయాయి. ఎప్పుడు ఏ రకమైన బిల్లులకు ప్రభుత్వం నుంచి అనుమతులు వస్తాయో జిల్లా మిగతా 11లో »



కొందరికి క్రాంతి... మరికొందరికి దిగ్భ్రాంతి

◆ ఉప ఎన్నిక ఫలితంపై రూ. కోట్లలో పందాలు
◆ భారీగా దెబ్బతిన్న వైకాపా అభిమానులు

దర్శి, న్యూస్‌టుడే

నంద్యాల ఓటర్ల దెబ్బకు కొంత మంది పందెం రాయుళ్లకు దిమ్మ తిరిగింది. మరికొంత మందికి మాత్రం దశ మారింది. ప్రధానంగా మెజార్టీపై తెదేపాకు వ్యతిరేకంగా పందాలు కాసిన వారికి చుక్కలు కనిపించాయి. పోలింగ్ ముగిసిన తరువాత వివిధ రకాల సర్వేలు సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేశాయి. గెలుపు ఎవరిదైనా మెజార్టీ స్వల్పంగా ఉంటుందన్న ప్రచారం ఎక్కువగా జరిగింది. ఇక్కడే బెట్టింగ్ రాయుళ్లు బోల్తా పడ్డారు. ప్రధానంగా వైకాపా వైపు పందెం పెట్టిన వారు రూ. లక్షల్లో కోల్పోయారు. తెదేపాకు అయిదు వేల ఓట్లకు మించి మెజార్టీ రాదని పందాలు మొదలయ్యాయి. రూ. లక్షకు రూ. 1.20 లక్షలు ఇచ్చే విధంగా మొదట పందెం ఆరంభమైంది. అలా ఏడు వేలు, పది వేలు ఆధిక్యం దాటదని పందాలు కాసుకున్నారు. రూపాయికి రెండు రెట్లు ఇచ్చే విధంగా వైకాపా తరఫు వారు తెదేపా వారిపై ఈ తరహా పందాలు కాశారు. తెదేపాకు ఇరవైవేల ఆధిక్యం రాదని కొందరు రూ. లక్షకు రూ. 5 లక్షలు పందెం వేశారు. సోమవారం ఉదయం ఓట్ల లెక్కింపు ప్రారంభమయ్యే సమయానికి ముందు కూడా పందాలు జరిగాయి. కురిచేడులో ద్వితీయస్థాయి నాయకుడొకరు మిగతా 11లో »

కలెక్టరేట్‌లో.. కన్నీటి కథలు

సోమవారమొస్తే చాలు.. తమ సమస్యల అర్జీలతో పరిష్కారానికి అధికారుల ఎదుట బారులు తీరే వారితో కలెక్టరేట్ కిటకిటలాడుతోంది. ఇలా అర్జీలతో వచ్చే వారిలో కొందరి సమస్యలకు తక్షణమే పరిష్కారం లభిస్తుండగా, మరికొందరు మాత్రం నెలలు, ఏళ్ల తరబడి అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. అలాంటి ప్రదక్షిణల వెనుక నిస్సహాయుల కన్నీటి గాథలు చాలానే ఉన్నాయి. మిగిలిన వారితో పోల్చితే.... వయస్సు, శరీరం సహకరించకున్నా.. శక్తిని కూడదీసుకుని ఇకనైనా తమకు న్యాయం దక్కక పోదా అంటూ తమ ప్రయత్నాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఇలా గత రెండు, మూడేళ్లుగా న్యాయం కోసం ఎదురు చూస్తున్నవారూ ఉండటం గమనార్హం.

–న్యూస్‌టుడే,ఒంగోలు కర్నూల్‌రోడ్డు

అనారోగ్యమే ఆమెకు శాపం...

ఈ చిత్రంలో కనిపిస్తున్న ప్రత్యేక ప్రతిభావంతురాలి పేరు జి.వెంకట గోవిందమ్మ(34). తాళ్లూరు మండలం తురకపాలెం కొత్తూరు. పుట్టుకతోనే శారీరక వైకల్యం. విధి రాతకు ఎదురీదుతూ.. పేదరికాన్ని లెక్క చేయక చదువులోనూ రాణించింది. గిరిజన వసతిగృహంలో ఉండి చదువుకుని 2009లో అంగన్‌వాడీ కార్యకర్త ఉద్యోగం సంపాదించింది. ఓ వైపు ఉద్యోగం చేస్తూనే బీఈడీ పూర్తి చేసింది. ఉపాధ్యాయురాలి ఉద్యోగంపై మక్కువతో ప్రయత్నం చేస్తుండగానే అనారోగ్యం అవరోధంగా మారింది. అప్పటి వరకు ఉన్న అంగన్‌వాడీ ఉద్యోగమూ ఊడిపోయింది. 2014 డిసెంబరులో ఉన్నతాధికారులు ఈమెను బీఎల్వోగా నియమించగా- ఓటర్ల నమోదు ప్రక్రియలో ఉన్న ఆమె మధ్యలో అనారోగ్యానికి గురైంది. మధ్యలో నమోదు ప్రక్రియ కొనసాగించలేకపోయింది. దీనిని ఆధారంగా తీసుకుని తనను ఉన్నఫలంగా విధుల నుంచి తొలగించారని, జీవనోపాధి అయిన ఉద్యోగాన్ని తనకు తిరిగి ఇప్పించాలని ప్రాధేయపడినా ఫలితం లేకపోయిందని వెంకటగోవిందమ్మ ఆవేదన వ్యక్తం చేస్తోంది. 2015 జనవరి నుంచి ఇప్పటి వరకూ దాదాపు పన్నెండు సార్లు గ్రీవెన్స్‌సెల్‌లో తనకు న్యాయం చేయాలని అర్జీని సమర్పించానని, ఇప్పటికీ న్యాయం జరగకపోగా, మరోమారు అధికారులను ఆశ్రయించేందుకు తన తండ్రితో కలిసి వచ్చాని చెప్పుకొచ్చింది. ఇప్పటికైనా తనకు ఉద్యోగం ఇప్పించి న్యాయం చేయాలని వేడుకుంటోంది.



అర్జీ ఇవ్వటానికి వచ్చిన వెంకటగోవిందమ్మ

అందని ఆర్థిక ఆసరా..

భర్త రూపంలో ఉన్న ఒక్క ఆసరా వెళ్లిపోగా.. ఆర్థికంగా బతుకు భారమైన టంగుటూరు మండలం మర్లపాడుకు చెందిన అంగలకుర్తి మాణిక్యం వితంతు పింఛను కోసం గత మూడేళ్లుగా కలెక్టరేట్ చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతోంది. కుటుంబ పోషణకు కూలికిపోవడమే ఏకైక మార్గం కాగా, మీదపడుతున్న వయస్సు కారణంగా శరీరం సహకరించక ఒక్కోసారి పస్తులుండాల్సి వస్తోందని వాపోతోంది. భర్త మరణించడంతో ప్రభుత్వం నుంచి రావాల్సిన వితంతు పింఛనుతో అయినా బతుకుబండి లాగిద్దామనుకుంటే, గత మూడేళ్లుగా వితంతు పింఛను అందని ద్రాక్షగానే మిగిలిందని వాపోతోంది. కలెక్టరేట్‌లో అర్జీలపై అర్జీలు ఇస్తున్నా ఫలితం లేకుండా ఉందని, ఈ దఫా అర్జీకైనా ఫించన్ మంజూరు కాకపోదా అన్న ఆశతోనే మరోసారి కలెక్టరేట్‌కు వచ్చానని మాణిక్యం చెప్పుకొొచ్చింది.



అంగలకుర్తి మాణిక్యం

ఒంటికాలితో వచ్చిపోతున్నా..

ప్రతి ఒక్కరికీ కనీస అవసరం కూడు, గుడ్డ, గూడు. అలాంటి గూడు కోసం ప్రభుత్వం నుంచి న్యాయబద్ధంగా తనకు రావాల్సిన ఆర్థిక సాయం కోసం ఒంటికాలితో పోరాడుతున్నాడు దొనకొండ మండలం చందవరం గ్రామస్థుడు పరిమిల్ల పెద్ద నరసయ్య(58). కూలీ పనులు చేసుకుని జీవనం సాగించే పెద్దనరసయ్య సొంత గూడు కోసం 2001లో పునాది నిర్మించుకున్నాడు. విడతల వారీగా వచ్చే గృహ నిర్మాణ బిల్లుకు సంబంధించి కొంత మొత్తాన్ని అందుకుని కొంత మేర గోడలు నిర్మించుకున్నాడు. తదుపరి విడతల బిల్లుపై అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. ఎప్పటికైనా సదరు బిల్లు రాకపోదా.. అంటూ అప్పులు చేసి మరీ ఎట్టకేలకు 2016లో ఇల్లు పూర్తి చేశానని, కానీ, ఇప్పటికీ బిల్లు రాలేదని నరసయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇంటి నిర్మాణానికి చేసిన అప్పులు వడ్డీల రూపంలో పెరిగిపోతుంటే, విధి ఆడిన నాటకంలో ఓ కాలు కోల్పోయి ఉపాధికీ దూరమై జీవనం దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పనిలో ఉండగా కుడి కాలుకు ముల్లు గుచ్చుకుందని, వైద్యం చేయించుకునే స్థోమత లేక, ఇన్ఫెక్షన్ సోకి మోకాలు వరకూ కాలు తీసేశారని అన్నారు. న్యాయం కోసం గత రెండేళ్లుగా ఒంటికాలితో కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నా.. సమస్యకు పరిష్కారం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు నరసయ్య.



పరిమిల్ల పెద్ద నరసయ్య

పోలీసుల అదుపులో చిన్నారి హంతకుడు..!

కనిగిరి, న్యూస్‌టుడే: పీసీపల్లి మండలం పెదఇర్లపాడులో గత నెల 20న షియోను కుమారి అనే చిన్నారిపై ఓ వ్యక్తి లైంగిక దాడికి పాల్పడి అతి కిరాతంగా హత మార్చాడు. ఈ సంఘటన జిల్లా వ్యాప్తంగా కలకలం రేపింది. చిన్నారిని హతమార్చింది పేరయ్య ఉరఫ్ మల్లికార్జున అనే వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఇతని కోసం బృందాలుగా ఏర్పడి రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజులుగా పోలీసు అధికారులు, సిబ్బంది వెతుకులాట సాగిస్తున్నారు. అయినప్పటికీ చిక్కకుండా అతను ముప్పుతిప్పలు పెడుతున్నాడు. ఎస్పీ సత్యబాబు ఆదేశాల మేరకు నిందితుడి కోసం ప్రకాశం, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో ప్రత్యేక బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలోనే రెండు రోజుల క్రితం అతను గుంటూరు పరిసర ప్రాంతాల్లోని పొలాల్లో పోలీసులకు చిక్కినట్టు సమాచారం. అయితే ఇతని అరెస్టును పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

ఆత్మహత్య ప్రేరేపిత కేసులో ఇద్దరికి ఏడేళ్ల జైలు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: అదనపు కట్నం కోసం భార్యను వేధించి ఆత్మహత్యకు ప్రేరేపించే విధంగా వ్యహరించిన కేసులో నేరం రుజువు కావడంతో ఇద్దరు నిందితులకు... మార్కాపురంలోని ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.రామకృష్ణ ఏడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు బేస్తవారపేట మండలం పాపాయిపల్లి గ్రామానికి చెందిన సరోజను అదే మండలం వంగపాడుకు చెందిన ఆర్మీ ఉద్యోగి నక్కా శ్రీనివాసులుకు ఇచ్చి వివాహం చేశారు. కొన్నాళ్లపాటు ఇద్దరు సఖ్యతగానే సంసారం చేశారు. శ్రీనివాసులుతో పాటు ఆయన తల్లి అచ్చమ్మ, అన్న సంజీవయ్యలు సరోజను అదనపు కట్నం కోసం వేధించారు. ప్రధానంగా ఆమె తల్లిదండ్రుల వద్ద ఆస్తిని తేవాలని హింసించారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన సరోజ 2009 జులై 16న ఇంట్లో ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. గమనించిన చుట్టుపక్కల వాళ్లు కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ ఆమె తహసీల్దార్‌కు మరణవాగ్మూలం ఇచ్చింది. వైద్యశాలలోనే చికిత్సపొందుతూ ఎనిమిది రోజుల తర్వాత చనిపోయింది. దీంతో బేస్తవారపేట పోలీసులు శ్రీనివాసులుతో పాటు తల్లి, అన్నలపై ఆత్మహత్యా ప్రేరిపిత కేసు నమోదు చేశారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి శ్రీనివాసులు, తల్లి అచ్చమ్మకు శిక్ష విధించారు. సంజీవయ్య ప్రమేయం లేనట్లు గుర్తించి ఆయనపై కేసును కొట్టివేశారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ గాయం లక్ష్మీకుమార్ రెడ్డి వాదించారు.

చోరీ కేసుల్లో నిందితుడి అరెస్టు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలు నగర పరిధిలో పలు చోరీలకు పాల్పడుతున్న యువకుడిని ఒంగోలు తాలూకా పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. నిందితుడి నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. తాలూకా పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరు జిల్లా కావలి మండలంలోని సంకలవారికుంటకు చెందిన కొమ్మాలపాటి గోవర్ధన్ చిన్నతనం నుంచే నేరాలకు అలవాటు పడ్డాడు. ఇళ్లు, బడ్డీకొట్లతో పాటు గుళ్లలోని హుండీలు అపహరించేవాడు. ఈ తరహాలో నెల్లూరు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పలు నేరాలకు పాల్పడి పోలీసులకు పట్టుబడ్డాడు. జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత ఒంగోలు ప్రాంతంలో పలు నేరాలు చేశాడు. ఒంగోలు ప్రగతి కాలనీ, పేర్నమిట్టలో గృహ దొంగతనాలకు పాల్పడ్డాడు. మంగళాద్రిపురంలోని దేవాలయంలో హుండీ ఎత్తుకెళ్లాడు. ఇతని గురించి పక్కా సమాచారం అందుకున్న పోలీసులు నిందితుడ్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. అతని వద్ద నుంచి సుమారు రూ.25 వేల విలువైన చోరీ సొత్తును రికవరీ చేశారు. ఇందుకు కృషి చేసిన తాలూకా ఇన్‌స్పెక్టర్ గంగా వెంకటేశ్వర్లు, ఎస్ఐ ఎన్.సి.ప్రసాద్, సిబ్బందిని డీఎస్పీ గుంటుపల్లి శ్రీనివాసరావు అభినందించారు.

భార్యను హతమార్చిన భర్త అరెస్టు

జరుగుమల్లి, న్యూస్‌టుడే: భార్యను హత్య చేసిన కేసులో భర్తను పోలీసలు సోమవారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జరుగుమల్లి మండలంలోని ఎన్ఎన్ కండ్రికకు చెందిన కలికివాయి రవికుమార్‌కు రెండేళ్ల క్రితం మద్రిపూడి మండలంలోని వలాయిపాలేనికి చెందిన బాలను వివాహం చేసుకున్నాడు. పెళ్లి అయిన కొన్ని రోజుల నుంచే మద్యానికి బానిసై భార్యను చిత్రహింసలు పెట్టసాగాడు. ఈ నెల 22న రాత్రి పది గంటల సమయంలో మద్యం మత్తులో తన భార్య బాలతో తగాదా పెట్టుకుని ఆమె తలను గోడకు బలంగా కొట్టి చంపేశాడు. భార్య మృతి చెందడంతో ఇంటి నుంచి పరారయ్యాడు. సోమవారం ఉదయం కామేపల్లి బస్టాండు వద్ద నిందితుడు రవికుమార్ ఉన్నట్లు సమాచారం అందుకున్న సీఐ భీమానాయక్ తన సిబ్బందితో వెళ్లి అరెస్టు చేశారు. నిందితుడిని మంగళవారం కోర్టులో హాజరుపరచనున్నట్లు సీఐ తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న సీఐ భీమానాయక్

ఆటోను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

డ్రైవర్ మృతి

కారుమంచి(టంగుటూరు), న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ సంఘటన మండలంలోని కారుమంచి గ్రామ సమీపంలోని ఇనగలేరు వద్ద సోమవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కారుమంచి గ్రామం ఎస్సీకాలనీకి చెందిన చల్లాపల్లి తిరుమలరావు (37) ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం ఉదయం సూరారెడ్డిపాలెం కూడలి నుంచి ఆటోలో ముగ్గురు ప్రయాణీకులతో కారుమంచికి బయలుదేరారు. మార్గమధ్యలో ఇనగలేరు వద్దకు రాగానే కారుమంచి నుంచి ఒంగోలు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఆటోను ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. దీంతో ఆటో డ్రైవర్ తిరుమలరావు అక్కడిక్కడే మృతి చెందాడు. ఆటోలో ప్రయాణిస్తున్న ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మీ, మాలతివాణి, జూనియర్ అసిస్టెంట్ స్రవంతికి తీవ్రగాయాలు కావడంతో వారిని 108లో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. సమాచారం అందుకున్న ఎస్సై చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి క్షతగాత్రుల నుంచి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



మృతి చెందిన ఆటో డ్రైవర్ తిరుమలరావు



వివరాలు సేకరిస్తున్న ఎస్సై వెంకటేశ్వర్లు

30 నుంచి యోగా శిక్షణ

రాచర్ల, న్యూస్‌టుడే : ఆర్ట్‌ఆఫ్‌లివింగ్ ఆధ్వర్యంలో ఈనెల 30 నుంచి 6 రోజుల పాటు రాచర్ల స్పందన ఉన్నత పాఠశాల లో యోగాపై శిక్షణ ఇస్తున్నట్లు యోగా గురువు బీఎస్ నారాయణరెడ్డి తెలిపారు. ఈ శిక్షణలో సుదర్శనక్రియ, యోగా, ప్రాణాయామాలు నేర్పిస్తామని అన్నారు.

సెప్టెంబర్ 1న మండల సమావేశం

రాచర్ల: రాచర్ల మండల పరిషత్తు కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం సెప్టెంబర్ 1న ఉదయం 11 గంటలకు ఎంపీపీ రెడ్డి లక్ష్మీదేవి అధ్యక్షతన నిర్వహిస్తామని ఎంపీడీవో అరుణాదేవి తెలిపారు. జడ్పీటీసీ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, మండల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు హాజరుకావాలని కోరారు. మండలస్థాయి అధికారులు పూర్తి సమాచారంతో రావాలని అన్నారు.



కమాండెంట్ అధికారి అబ్దుల్ రహీమ్‌కు స్వాగతం పలుకుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు

ముండ్లపాడు పాఠశాల ఆటస్థలం పరిశీలన

ముండ్లపాడు (గిద్దలూరు పట్టణం): గిద్దలూరు మండలం ముండ్లపాడులోని గంజి భద్రయ్య మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ యూనిట్ మంజూరు చేయాలని అభ్యర్థించడంతో సోమవారం ఒంగోలు ఎన్‌సీసీ కమాండెంట్ అధికారి అబ్దుల్ రహీమ్ పాఠశాలను సందర్శించారు. పాఠశాల ఆవరణను పరిశీలించి విద్యార్థులు డ్రిల్లు సాధన చేసేందుకు అనువైన ఆట స్థలం ఉందా లేదా అని పరిశీలించారు. పాఠశాలకు ఎన్‌సీసీ యూనిట్ మంజూరు చేసేందుకు తమ వంతు కృషి చేస్తానని ఆయన పాఠశాల ఉపాధ్యాయులకు, గ్రామస్థులకు హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.గిరధరశర్మ, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గొర్రెల మందలతో ఇబ్బందులు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామంలోని వాల్మీకినగర్‌లో నివాసగృహాల మధ్యే గొర్రెల మందలను ఉంచడంతో స్థానికులు అనారోగ్యానికి గురవుతున్నారని గ్రామానికి చెందిన ఎం.బుజ్జి సోమవారం సాయంత్రం తహసీల్దారు జి.విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. నివాసగృహాల మధ్యే గొర్రెల మందలను ఉంచుతుండటంతో పాటు దిబ్బలను అక్కడే వేస్తున్నారని ఫిర్యాదు చేశారు. వెంటనే గొర్రెల మందలను ఊరిబయటకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక పంచాయతీ అధికారులకు తెలియజేసి గొర్రెలను నివాసగృహాల ప్రాంతం నుంచి ఊరి చివరకు తరలించేలా చర్యలు తీసుకుంటామని తహసీల్దారు విజయలక్ష్మి ఫిర్యాదుదారునికి హామీ ఇచ్చారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం

పందిళ్లపల్లి (బేస్తవారపేట), న్యూస్‌టుడే : వర్షాలు కురుస్తున్నందున జ్వరాలు అధికంగా వచ్చే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పూసలపాడు వైద్యుడు కె.వి.కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని పందిళ్లపల్లిలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. భోజనానికి ముందు చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. 75 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఇద్దరికి జ్వరాలు ఉన్నట్లు గుర్తించి మందులు అందజేశారు. సిబ్బంది మరియమ్మ, వెంకటమ్మ, సుబ్బలక్ష్మి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముండ్లపాడులో వైద్యశిబిరం ఏర్పాటు

ఈనాడు కథనానికి స్పందన

ముండ్లపాడు (గిద్దలూరు పట్టణం), న్యూస్‌టుడే : గిద్దలూరు మండలం ముండ్లపాడులో 'పీడిస్తున్న విషజ్వరాలు' శీర్షికన గత శుక్రవారం ప్రచురించడంతో సోమవారం ఉదయం సంజీవరాయునిపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి గౌసియాబేగం ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. 70 మందికి పరీక్షలు నిర్వహించారు. మందులు అందజేశారు. వాల్మీకినగర్‌లో నివాసగృహాల సమీప మురుగును పరిశీలించారు. బ్లీచింగ్ చల్లించారు. నివాసగృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి రాఘవరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారిణి గౌసియాబేగం

నాన్న నేర్పిన ఆటే... బంగారు బాట

నేడు అంతర్జాతీయ క్రీడా దినోత్సవం

పెద్దనల్లగాల్వ (కంభం), న్యూస్‌టుడే : క్రీడలపై మక్కువతో ఉన్న తన కుమార్తెలైన రంగజయ, రంగఝాన్సీలతో పాటు తన చెల్లెలి కుమారుడు, మరో ఇరువురు అక్కా చెల్లెళ్లను క్రీడాపాఠశాలకు ఎంపిక చేయించిన ఘనత మండలంలోని పెద్దనల్లగాల్వ గ్రామానికి చెందిన బొట్లా రంగనాయకులు చౌదరికే దక్కుతుంది. క్రీడాపాఠశాలకు ఎంపిక కావడానికి వారికిచ్చిన తర్ఫీదు, నైపుణ్యాలతో దూసుకుపోతున్నారు. ఆయా పాఠశాలల్లో రాష్ట్ర స్థాయిలో పతకాలు సొంతం చేసుకుంటున్నారు. తండ్రిగానే కాకుండా గురువుగా ఆయన ఇచ్చిన శిక్షణ మాకు ఎంతగానో ఉపయుక్తమయ్యిందని ఆ క్రీడాకారిణులు వెల్లడించారు. ఆగస్టు 29 అంతర్జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వారి ప్రతిభపై కథనం.

బంగారు పతకాల రంగఝాన్సీ చౌదరి : తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్ స్పోర్ట్సు పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. ఈ క్రీడాకారిణి 10 బంగారు పతకాలు, 3 రజిత పతకాలు, 4 కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారు. తెలంగాణ స్ప్రింట్ ఛాంపియన్‌గా 3 సార్లు నిలిచారు. రాష్ట్ర బెస్టు అథ్లెటిక్స్‌గా 3 సార్లు నిలిచారు. చిన్నతనంలోనే పీటీ ఉషా చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. 2017లో గుజరాత్‌లో జరిగిన జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో వెండిపతకం సొంతం చేసుకున్నారు. 2017 మార్చి 8న విజయవాడలో జరిగిన మహిళా దినోత్సవం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి చేతుల మీదుగా సర్టిఫికెట్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ అవార్డు ఫర్ దా అవుట్ స్టాండింగ్ పెరఫార్మెన్స్ అవార్డును అందుకున్నారు. ఉగాది పర్వదినాన కూడా ఒంగోలులో పురస్కారాన్ని అందుకున్నారు.

రంగజయ చౌదరి : నవ్యాంధ్రలోని కడప క్రీడా పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నారు. 5 బంగారు, 3 వెండి, 2 కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారు. ఈనెల 13న రాష్ట్రస్థాయి రిథమిక్ జిమ్నాస్టిక్స్‌లో ఏకంగా నాలుగు- రెండు బంగారు, వెండి, కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారు. బెస్టు జిమ్నాస్టిక్స్‌గా అమ్మాయిల విభాగంలో ఎంపికయ్యారు. మహారాష్ట్రలో జరిగే జాతీయ పోటీలకు ఎంపికయ్యారు.

కాకర్ల ఉదయభాను : ఉదయభాను హైదరాబాద్ క్రీడాపాఠశాలలో 8వ తరగతి చదువుతున్నారు. గత మేలో జరిగిన జాతీయ వాటర్ స్పోర్ట్సులో పాల్గొన్నారు. కాకర్ల హరిష్మా చౌదరి, ఉదయభానులు అక్కా చెల్లెళ్లు. వారిది వ్యవసాయ కుటుంబం.



తండ్రి రంగనాయకులు చౌదరితో రంగజయ, రంగఝాన్సీ చౌదరి



గొట్టిపాటి ఆంజనేయులు చౌదరి : కడప స్పోర్ట్సు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. గత ఏడాది కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో రజిత పతకం సాధించాడు. హైదరాబాద్‌లో జరిగిన జాతీయ పోటీల్లో పాల్గొన్నాడు. వారి తండ్రి చీరాల వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో పనిచేస్తున్నారు.



కాకర్ల హరిష్మా చౌదరి : కడప క్రీడా పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. ఒక రజతం, రెండు కాంస్య పతకాలు సాధించారు. గత ఏడాది మార్చిలో హర్యానాలోని జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీల్లో పాల్గొన్నారు.

కొనుగోలు పథకం ద్వారా భూములు అందించాలి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : తమకు పొలాలు లేక కూలిపనికి పోయి జీవనం సాగిస్తున్నామని, తాము పేదలమని, తమకు భూములు అందించాలని గిద్దలూరు మండలం కంచిపల్లె గ్రామానికి చెందిన ఎస్సీలు కోరారు. ఈ మేరకు సోమవారం ఉదయం గిద్దలూరు తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావిజ్ఞప్తుల వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూమి కొనుగోలు పథకం ద్వారా భూమి కొనుగోలు చేసి భూములు అందించాలని వినతి పత్రంలో విన్నవించారు. తమ గ్రామంలో 20 కుటుంబాలం భూములు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఎస్సీ కాలనీకి చెందిన 20 మంది మహిళలు పాల్గొన్నారు.



డిప్యూటీ తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న కంచిపల్లె ఎస్సీకాలనీ వాసులు

డీఈవో పూల్ నియామకాలపైనే ఆశలు

పాఠశాలల్లో పూర్తికాని సిలబస్

గుడిమెట్ట (రాచర్ల) న్యూస్‌టుడే : మండల పాఠశాలల్లో తగినంత మంది ఉపాధ్యాయులు లేక సిలబస్ పూర్తిలేదు. ఎఫ్‌ఏ2 పరీక్షలు ఈనెలాఖరులోగా నిర్వహించనుండగా పరీక్షలు తమ పిల్లలు ఎలా రాస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. మంగళ, బుధ గురువారాల్లో డీఈవో పూల్‌లో ఉపాధ్యాయుల నియామకాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా అయినా మండల పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేయాలని వారు కోరుతున్నారు.

గౌతవరం, గుడిమెట్ట ప్రాథమిక పాఠశాలకు 2000లో ప్రాథమికోన్నత పాఠశాలల ఉన్నతి కల్పించారు. అప్పటి నుంచీ నుంచి గుడిమెట్టలో ఆరుగురు ఎస్‌జీటీ ఉపాధ్యాయులే విధులు నిర్వహిస్తున్నారు. 1, 2 తరగతులకు ఒకరు, మిగిలిన తరగతులకు నలుగురు బోధించేవారు. ఈ పాఠశాలకు 2013లో 8వ తరగతిని మంజూరు చేయగా ఒక సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడిని నియమించారు. మిగిలిన వారంతా ఎస్‌జీటీ ఉపాధ్యాయులే. గణితం, ఇంగ్లీషు, హిందీ, సైన్సు ఉపాధ్యాయులు లేక విద్యార్థులు చదువులో వెనుకబడిపోతున్నారు. ప్రస్తుతం పాఠశాలలోని 8 తరగతులకు నలుగురు ఉపాధ్యాయులే బోధిస్తున్నారు. జిల్లా అధికారులు ఈ పాఠశాలకు బీఈడీ సహాయకులను, హిందీపండిట్‌ను నియమించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

గౌతవరం ప్రాథమికోన్నత పాఠశాలలో ఒక గణితం ఉపాధ్యాయుడు, ఆరుగురు సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులు ఉండగా హేదుబద్ధీకరణలో ఇద్దర్ని బదిలీ చేశారు. బీఈడీ సహాయకుడు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో ఎవర్నీ నియమించ బడలేదు. దీంతో నలుగురు ఉపాధ్యాయులే 8 తరగతులకు బోధిస్తున్నారు. బాషాపండితులు, సైన్స్, ఇంగ్లీషు, గణితం, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

జిల్లా అధికారులకు సమాచారమిచ్చాం

గుడిమెట్ట, గౌతవరం గ్రామాల ప్రాథమికోన్నత పాఠశాలలు ఎస్‌జీటీ ఉపాధ్యాయులను బదిలీ చేసి బీఈడీ ఉపాధ్యాయులు, పండిట్లను నియమించలేదని డీఈవోకు సమాచారం అందించాను. త్వరలో పాఠశాలలకు డీఈవో పూల్ నుంచి ఉపాధ్యాయులను నియమించి ఉపాధ్యాయుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటారు.

- ఎం. కాశీఈశ్వరరావు, ఎంఈవో



మాట్లాడుతున్న ఎంపీడీవో రాజశేఖర్‌రావు

యూనిట్ల ఏర్పాటు తప్పనిసరి

బేస్తవారపేట, న్యూస్‌టుడే : రుణాలు పొందిన వారంతా యూనిట్లు తప్పక ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవో రాజశేఖర్‌రావు అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్ల రుణాల లబ్ధిదారుల ఎంపికకు ముఖాముఖి నిర్వహించారు. లబ్ధిదారులను జన్మభూమి కమిటీ సభ్యులు ఎంపిక చేస్తారన్నారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. జడ్పీటీసీ సభ్యుడు ఐజయ్య, మండల ఉపాధ్యక్షుడు గాలిరెడ్డి, ఈవోఆర్డీ అన్నమ్మ, ఎస్‌బీఐ, ఏపీజీబీ, విజయ బ్యాంకుల మేనేజర్లు మాలకొండారెడ్డి, స్వాతి, శ్రీనివాసులు, అధికారులు, రుణ దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

రాచర్ల : ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులు వ్యాపారాలు ప్రారంభించి, ఆ ఆదాయంతో అభివృద్ధి చెందాలని ఎంపీడీవో అరుణాదేవి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలకుగాను 129 మందికి ముఖాముఖి నిర్వహించారు. ధ్రువ పత్రాలు పరిశీలించారు. గిద్దలూరు ఎస్‌బీఐ డిప్యూటీ మేనేజర్ బాబాజీ, కార్యాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నేడు రుణమేళా

కంభం, న్యూస్‌టుడే : స్థానిక మండల పరిషత్తు కార్యాలయం వద్ద మంగళవారం రుణమేళా నిర్వహిస్తామని ఎంపీడీవో నిర్మలాజ్యోతి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు హాజరుకావాలని కోరారు. తగిన ఆధారాలు తీసుకురావాలని చెప్పారు.

గిద్దలూరు

తెరపై ఈనాడు

గిద్దలూరు పట్టణం: వెంకటేశ్వర– అర్జున్‌రెడ్డి, నటరాజ్– జయ జానకి నాయక, కృష్ణ– ఆనందో బ్రహ్మ, శ్రీనివాస– వివేకం, **బేస్తవారపేట** : కళ్యాణి - వివేకం, ఊర్వశి - ఆనందో బ్రహ్మ కంభం: వెంకటేశ్వర: వివేకం, స్టార్: వీఐపీ-2, విక్టరీ: జయ జానకి నాయక



విజయోత్సవ ర్యాలీలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

అభివృద్ధిని చూసే తెదేపాకు పట్టం

గ్రామాల్లో 'నంద్యాల' విజయోత్సవ ర్యాలీ

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేపట్టిన అభివృద్ధి చూసే కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు తెదేపాకు పట్టం కట్టారని ఎమ్మెల్యే ఎం. అశోక్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం నంద్యాల తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపొందడంపై గిద్దలూరులో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నంద్యాల్లో ఎన్ని రోజులు ప్రచారం చేపట్టినా ఓటర్లు ధర్మాన్నే గెలిపించారన్నారు. తాను తెదేపాలో చేరిన తరువాత నియోజకవర్గంలో 6,500 పక్కాగృహాలు మంజూరయ్యాయని, రూ. 50 కోట్లతో అంతర్గత రహదారుల అభివృద్ధి, రూ. 40 కోట్లతో చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, చెరువు పూడికతీత పనులు చేపట్టామని చెప్పారు. గిద్దలూరు నగరపంచాయతీలో రహదారుల అభివృద్ధికి రూ. 11.50కోట్లు, తాగునీటి పనులకు రూ. 6 కోట్లు మంజూరు చేయించానని అన్నారు. మూడు నెలల్లో గుండ్లమోటు డీప్‌బోర్ల నిర్మాణం పూర్తిచేయించి గిద్దలూరులో ప్రతి ఇంటికి ప్రతి రోజు నీరు అందజేస్తామని తెలిపారు. గిద్దలూరులో షాదీఖానాలు, సామాజిక భవనాలకు నిధులు మంజూరు చేయించానన్నారు. ముందుగా ఎమ్మెల్యే నివాస గృహం నుంచి రైల్వేస్టేషన్ కూడలి వరకు తెదేపా నాయకులు, కార్యకర్తలతో ర్యాలీ చేపట్టారు. బాణసంచా కాలుస్తూ విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. గిద్దలూరు నగరంపచాయతీ అధ్యక్షురాలు బండారు వెంకటసుబ్బమ్మ, ఉపాధ్యక్షురాలు పాలుగుళ్ల శ్రీదేవి, బేస్తవారపేట, అర్ధవీడు ఎంపీపీలు హోసూరారెడ్డి, రవికుమార్‌యాదవ్, గిద్దలూరు జడ్‌పీటీసీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు, గిద్దలూరు, కొమరోలు, రాచర్ల, బేస్తవారిపేట తెదేపా మండలపార్టీ అధ్యక్షులు బండి వెంకటస్వామి, ఎదురు శ్రీనివాసరెడ్డి, జి.జీవనేశ్వరరెడ్డి, రామలింగారెడ్డి, తెదేపా నాయకులు గుర్రెడ్డి లక్ష్మిరెడ్డి, సూరా స్వామిరంగారెడ్డి, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

కొమరోలు: నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికలలో తెదేపా భారీ విజయం సాధించడంతో కొమరోలులో ఆపార్టీ నాయకులు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. పంచాయతీ కార్యాలయం ఆవరణలో విజయ చిహ్నం విక్టరీ గుర్తు చూపిస్తూ సంతోషాన్ని పంచుకున్నారు. ప్రధాన రహదారిలో బాణసంచా కాల్చారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు రాఘవరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ప్రసాదు, నాయకులు టీవీ రమణ పాల్గొన్నారు.

ఈనాడు మీ తోడు



మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నంబర్లు:

గిద్దలూరు పట్టణం	80085 74135
రాచర్ల	80085 74136
కొమరోలు	80085 74137
కొమరోలు గ్రామీణం	8008574138
కంభం	8008574141
బేస్తవారపేట	8008632343
అర్ధవీడు	9652372246

అల్లినగరం (కొమరోలు గ్రామీణం), న్యూస్‌టుడే :

సమస్య : అల్లినగరం గ్రామంలో వీధిలైట్లు నెలరోజులుగా వెలగడం లేదు. రాత్రిళ్లు బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నాం. **– గఫూర్, స్థానికుడు.**

సమాధానం : సర్పంచికి తెలిపి వీధిలైట్లు వేయించేలా చర్యలు తీసుకుంటాం.

– శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి.

బాగైన చేతిపంపు

స్పందనకు వందనం



కొమరోలు, న్యూస్‌టుడే : కొమరోలు హిందూ శ్మశాన వాటికలో నీటి సమస్య పరిష్కారమైంది. ఇక్కడి ఏకైక చేతిపంపు ఇటీవల మరమ్మతులకు గురై నీరు రావడం లేదు. అంత్యక్రియలు నిర్వహించే వారు ట్యాంకరు ద్వారా నీరు తీసుకువెళ్లాల్సి వస్తోంది. దీనిపై 'ఈనాడు- మీతోడు'లో సోమవారం ప్రచురించడంతో ఉదయం 8 గంటలకే మండల బోరు మెకానిక్ నారాయణరెడ్డి మరమ్మతులు పూర్తి చేశారు.



నర్సరీలో పెంచిన నారును పీకుతున్న కూలీలు

బర్లీ పొగాకు నారుకు గిరాకీ

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు మండలంలో శుక్రవారం, శనివారాల్లో 6.5 సెంటీమీటర్ల వర్షం కురిసింది. దీంతో మండలంలోని రైతులు సుమారు 1,600 ఎకరాల్లో బర్లీ పొగాకును నాటేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే నర్సరీలో సాగు చేసిన బర్లీ పొగాకు నారును కొనుగోలు చేసేందుకు రైతులు ఎగబడ్డారు. మండలంలోని నరవ, తంబళ్లపల్లె, పొదలకుంటపల్లె, జయరాంపురం, వేములపాడు, దేవనగరం గ్రామాలతో పాటు రాచర్ల మండలం ఎడవల్లి, అనుమలవీడు గ్రామాల్లో రైతులు బర్లీ పొగాకు నాటేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఎకరాకు 10వేల మొక్కలను రూ. 2,300 వంతున నర్సరీల వద్ద రైతులు కొనుగోలు చేసి తీసుకెళుతున్నారు. గిద్దలూరు, రాచర్ల మండలాల్లో శుక్ర, శనివారంలో వర్షం కురవడంతో రైతులు బర్లీ పొగాకు సాగుపై దృష్టి పెట్టారు.



నర్సరీ వద్ద పొగాకు నారును కొనుగోలు చేస్తున్న రైతులు

బాధ్యతలు చేపట్టిన అధికారులు

రాచర్ల, న్యూస్‌టుడే : రాచర్ల తహసీల్దారు కార్యాలయానికి ముగ్గురు అధికారులు పదోన్నతి, బదిలీపై వచ్చి తహసీల్దారు ఎలిజబెత్‌రాణి వద్ద బాధ్యతలు చేపట్టారు. రాచర్ల తహసీల్దారు కార్యాలయంలో జూనియర్ సహాయకులుగా పని చేస్తూ డెప్యుటేషన్‌పై హైదరాబాద్‌లోని హైకోర్టులో లైజన్ అధికారిగా వెళ్లిన హర్షవర్ధనాచారి పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఆయన రాచర్ల ఆర్ఐగాను, తర్లుపాడు మండల జూనియర్ సహాయకులు షేక్ నాయబ్‌రసూల్ సీనియర్ సహాయకులుగాను, పెద్దారవీడు వీఆర్వో కె.శంకరరెడ్డి యడవల్లి వీఆర్వోగాను బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు జిల్లా అధకారులు ఆదేశాలు జారీ చేశారని తహసీల్దారు ఎలిజబెత్‌రాణి తెలిపారు.

వైభవంగా గణనాథుల ఊరేగింపు



రాచర్ల :అక్కపల్లి గణనాథుడు





గిద్దలూరు పట్టణం : వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం, వెంకటేశ్వరకాలనీల్లో అలంకారాలు

బేస్తవారపేట, న్యూస్‌టుడే : వినాయక చవితి పండగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను సోమవారం నిమజ్జనానికి రాచర్ల మండలంలోని కనక సురభేశ్వర కోన, రామన్న కతువకు తరలించారు. స్థానిక టైలర్స్ కాలనీ, రాణీపేట, తేరు బజారు, పాపాయిపల్లిల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. యువత రంగులు చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా తరలివెళ్లారు. టైలర్స్ కాలనీలోని వినాయకుడి చేతిలోని లడ్డూ ధర వేలంలో రూ. 18 వేలు పలికింది.

అక్కపల్లి (రాచర్ల): అక్కపల్లి పందిరిలో గణపతి భారీ విగ్రహాన్ని సోమవారం నిమజ్జనం చేశారు. ఈ విగ్రహాన్ని గురువారం ఏర్పాటు చేశారు. అయిదు రోజుల పాటు ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం సాయంత్రం లడ్డూ, కలశం చెంబు, ఇతర వస్తువులకు వేలం వేశారు. లడ్డూను కుప్పాల సూర్యనారాయణ రూ. 35వేలకు, కలశం చెంబును గోళ్ల చిన్న వెంకటనారాయణ రూ. 15వేలకు దక్కించుకున్నారు. వీరికి కమిటీ సభ్యులు లడ్డూ, చెంబులను అప్పగించి సన్మానించారు. స్వామిని ప్రత్యేక వాహనంపై ఊరేగించి కనక సురభేశ్వరాలయం సమీప గుండ్లకమ్మలో నిమజ్జనం చేశారు. కమిటీ పెద్దలు పవన్‌కుమార్, కోటేశ్వరగుప్త, వెంకటరామిరెడ్డి, రవి, కె.గోపీ పాల్గొన్నారు. జి.కొత్తపల్లిలో స్వామి లడ్డూను ఉపాధ్యాయుడు రెడ్డి రామాంజనేయరెడ్డి రూ. 25 వేలకు దక్కించుకున్నారు.

గిద్దలూరు పట్టణం : నగరపంచాయతీలోని వెంకటేశ్వరకాలనీ, అయ్యప్పస్వామి దేవస్థానం, సంజీవరెడ్డినగర్‌ల వినాయక మండపాల వద్ద సోమవారం ఉదయం భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. సంజీరెడ్డినగర్ వినాయకస్వామి మండపం వద్ద నిర్వాహకులు అన్నప్రసాద వితరణ చేశారు. కొంగళవీడు రహదారిలోని వరసిద్ధివినాయక స్వామి దేవస్థానంలో సోమవారం ఉదయం వెంకటేశ్వరస్వామి కల్యాణాన్ని నిర్వహించారు.









బేస్తవారపేట : ఊరేగింపులో యువత ఉత్సాహం.... రాణీపేట గణపతి, టైలర్స్ కాలనీ స్వామి, పాపాయిపల్లి గణనాథుడు

గ్యాస్ సమాచారం

గిద్దలూరు:విష్ణునారాయణ గ్యాస్ ఏజెన్సీలో ఆగస్టు 28న నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తారు. శ్రీరామ భారత్ గ్యాస్ ఏజెన్సీలో ఆగస్టు 28న నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తారు. **అర్ధవీడు:**జగదీష్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 28 వరకూ నమోదు చేసుకున్న వారికి సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకుడు రఘురామ్‌రెడ్డి తెలిపారు. **బేస్తవారపేట** :అనితా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈనెల 24 వరకు నమోదు చేసుకున్న వారికి మంగళవారం సిలిండర్లు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకురాలు దేవదానమ్మ తెలిపారు. **కంభం:** స్థానిక రంగా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈనెల 25 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేయనున్నట్లు నిర్వాహకురాలు కనకదుర్గాదేవి తెలిపారు.



కంభం- అర్ధవీడు రహదారి అంచుల్లో బురద గుంతలు

బురద గుంతలతో ప్రమాదాలు

అర్ధవీడు: కంభం నుంచి అర్ధవీడు వైపునకు నిత్యం రాకపోకలు సాగించే ప్రధాన రహదారి రెండు కిలోమీటర్ల పొడవునా బురద గుంతలతో స్వాగతం పలుకుతుంది. వర్షం కురిసినప్పుడు రహదారి పక్కన వర్షపునీరు నిలవకుండా చూడాల్సిన ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు, సిబ్బంది ఆ ఊసునే మరిచారు. ఈ గుంతల వల్ల వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రహదారి గుండా అర్ధవీడు మండల కేంద్రం వైపు, వెలగలపాయలోయ, లింగాపురం గ్రామాల వైపుకు తిరిగే వందల కొద్ది ద్విచక్రవాహనాలు, ఆటోలు ఈ దారిలో రాకపోకలు సాగిస్తున్నాయి.

కొమరోలులో ఓ మోస్తరు వర్షం

కొమరోలు, న్యూస్‌టుడే: కొమరోలులో సోమవారం రాత్రి ఒక మోస్తరు వర్షం కురిసింది. ఊహించని విధంగా కొద్దిసేపైనా కుండపోతగా వర్షం కురిసింది. సాగైన వివిధ పంటలకు ఈ వర్షం ఎంతో మేలు చేయనుంది.

జ్వరంతో వణుకుతున్నాయ్

5 నల్లమల అటవీ గ్రామాల్లో 450 మంది ఆసుపత్రుల పాలు



జేపీచెరువు పంచాయతీ కార్యాలయం వద్ద మురుగునిల్వ

కొత్తూరు (రాచర్ల), న్యూస్‌టుడే : కొత్తూరు గ్రామ పంచాయతీ పరిధి ఎస్సీకాలనీలో పెట్ల సాలమ్మ ఇంట్లో అయిదుగురు, పెట్ల గ్రేసమ్మ ఇంట్లో ముగ్గురు, పెట్ల లక్ష్మయ్య ఇంటిలో ఏడుగురు జ్వరాలు, కీళ్లనొప్పులతో బాధపడుతున్నారు. ఎస్సీకాలనీలోని ప్రతి కుటుంబం జ్వరాలతో మూలుగుతోంది. మండలంలోని నల్లమల అటవీ సమీప అయిదు గ్రామాల్లో 450 మంది జ్వరాలు, కీళ్లనొప్పులతో బాధపడుతున్నారు. మందులు వాడినా తగ్గడం లేదని చాలామంది బాధితులు వాపోతున్నారు. ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సలు పొందుతున్నా ఆ మందులకు తగ్గటం లేదని ప్రయివేటు వైద్యశాలల్లో వైద్యం చేయించుకుంటున్నారు. ఒక్కొక్కరూ రూ. 1000 నుంచి రూ. 2వేలు ఖర్చు చేసుకుంటూ చికిత్సలు పొందుతున్నారు.

5 గ్రామాల్లో జ్వరాలు, కీళ్లనొప్పుల బాధితులు (మంది) ఇలా..

గ్రామం పేరు	కుటుంబాలు	జనాభా	జ్వరబాధితులు
కొత్తూరు	80	250	80
ఆకవీడు	900	4,000	100
ఆరవీటికోట	200	1,000	50
జేపీచెరువు	600	2,392	130
చినగానిపల్లి	250	900	90



కొత్తూరులో జ్వరంతో బాధపడుతున్న సాలమ్మ, ఆమె మనుమరాలు

నాలుగు రోజులుగా చికిత్సలు నిర్వహిస్తున్నాం

కొత్తూరులో జ్వరాలు సోకాయని గ్రామస్థులు సమాచారం అందించారు. గ్రామంలో రెండు రోజులపాటు వైద్యశిబిరం నిర్వహించాం. 50 మంది రక్తనమూనాలు సేకరించాం. పది మందికి మలేరియా జ్వరం అని తేలింది. డెంగీ పరీక్షలు చేయించాం. నివేదికలు అందాల్సి ఉంది. పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాం. మురుగుకాల్వలలో కిరోసిన్, బ్లీచింగ్ చల్లించాం. ఏబేట్ పిచికారీ చేయించాం. రోజూ గ్రామంలో సూది మందులు పంపిణీ చేస్తూ సేవలు అందిస్తున్నాం. వైద్యశాలకు మందులు అవసరమని ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాం. అధికారులు మందులు సరఫరా చేస్తే వెంటనే ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేయిస్తాం.

– డాక్టర్ కె.రమణారెడ్డి, ఆకవీడు వైద్యాధికారి

ఏడుగురు బాధితులతో...



మా ఇంట్లో ఏడుగురికి జ్వరాలు సోకాయి. పిల్లలు ముగ్గురికి జ్వరం కొంత తగ్గడంతో పాఠశాలకు పంపించాం. గ్రామం నుంచి సమయానికి బస్సులు లేక ఆటోకు రూ. 500 ఇచ్చి గిద్దలూరు వెళుతున్నాం. ఇప్పటికి రూ. 10 వేలు ఖర్చు చేశాం. ఇంటిలో ఒకరికి తగ్గితే మరొకరికి జ్వరం, కీళ్లనొప్పులు సోకుతున్నాయి. తన తండ్రి తీవ్రజ్వరంతో బాధపడుతున్నారు. ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

- పెట్ల లక్ష్మయ్య, కొత్తూరు

13 రోజులుగా జ్వరం, కీళ్లనొప్పులు తగ్గడం లేదు



మా ఇంట్లో అయిదుగురు 13 రోజులుగా జ్వరం, కీళ్లనొప్పులతో బాధపడుతున్నారు. వారికి ప్రభుత్వ వైద్యశాలలో చూపించినా తగ్గలేదు. వారికి గిద్దలూరు ప్రయివేటు వైద్యశాలలో చూపించాం. సుమారు రూ. 5వేలు ఖర్చు చేశాం. ఫలితం లేక పక్క గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వద్ద ఒక్కొక్కరికీ రూ. 100 చెల్లించి సూది మందులు వాడుతున్నాం. కూలికి వెళ్లే తమకు జ్వరాలు సోకడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం. -పెట్ల శేషమ్మ, జ్వరపీడితురాలు, కొత్తూరు

విద్యుత్తు ఒప్పంద ఉద్యోగుల నిరసన

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక టీఎల్‌అండ్‌ఎస్ ఎస్ ఎస్‌ఈ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ట్రాన్స్‌కో ఎస్‌ఈ ఎన్‌వీఎస్ సుబ్బరాజుకు సమ్మె నోటీసును అందజేశారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రీజియన్ అధ్యక్షుడు జీవీ రాగయ్య, ప్రధాన కార్యదర్శి ఎంసీహెచ్ వీరాంజనేయులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, ఒప్పంద ఉద్యోగుల సంఘం నాయకులు కె.పాపారావు, నరేష్ బాబు, ట్రాన్స్‌కో నాయకులు సమ్మెలో పాల్గొని సమస్యలు పరిష్కరించాలని కోరారు.



ఎస్‌ఈ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఒప్పంద ఉద్యోగులు

నీటి పథకాల నిర్వహణ బాధ్యత కమిటీలదే

పర్చూరు, న్యూస్‌టుడే: సీపీడబ్ల్యూ పథకాల ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరిగేలా పర్యవేక్షించే బాధ్యత కమిటీలదేనని జడ్పీ ఛైర్మన్ ఈదర హరిబాబు పేర్కొన్నారు. జిల్లాలో 49 సీపీడబ్ల్యూ పథకాలున్నట్లు వెల్లడించారు. ప్రతి పథకానికి ఓ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎప్పటికప్పుడు వీటి నిర్వహణపై కమిటీ సభ్యులు సమావేశమై పథకం పనితీరును సమీక్షించుకోవాల్సి ఉంటుందన్నారు. పర్చూరు ఆర్‌డబ్ల్యూఎస్ పరిధిలోని సీపీడబ్ల్యూ పథకాల కమిటీల ఎంపికపై సోమవారం స్థానిక ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కమిటీ విధి విధానాలను ఆయన వివరించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా నీటి సరఫరా చేయాలనే లక్ష్యంతో కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పర్చూరు సబ్ డివిజన్ పరిధిలో అన్నంబొట్లవారిపాలెం, చెరుకూరు, పెద్దివారిపాలెం, కేశవరప్పాడు, తనుబొద్దివారిపాలెం, నాయుడువారిపాలెం గ్రామాల్లో సీపీడబ్ల్యూ స్కీంలు ఉన్నాయన్నారు. వీటి నిర్వహణకు జెడ్పీ నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. నిధులున్నా పర్యవేక్షణ లేని కారణంగా కొన్ని గ్రామాల్లో పథకాలు మూలన పడుతున్నాయని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు ఉండకూడదని జడ్పీ ఛైర్మన్ హరిబాబు స్పష్టంచేశారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ మర్దన్ అలి, డీఈఈ ప్రభాకర్, ఏఈఈలు శివయ్య, అబ్దుల్లా బేగ్, జెడ్పీటీసీ సభ్యులు దాసరి ఉషారాణి, దగ్గుబాటి నాగజ్యోతి, ఇంటూరు సౌజన్య పలువురు సర్పంచులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్మన్ ఈదర హరిబాబు

పామును ఆడించాడు... కాటుకు బలయ్యాడు

బేస్తవారపేట, న్యూస్‌టుడే : బేస్తవారపేట ప్రాంతంలో ఎక్కడ పాము కనిపించినా 'చల్లగాలి మార్కు (48)కు కబురు పెట్టండి' అని స్థానికుల నోటినుంచి వినిపించే మాట. పాములంటే భయపడవలసిన పని లేదని, వాటిని చాకచక్యంగా పట్టుకుని, సరదాగా ఆడించి, ప్రజలను చైతన్యం చేసే ఆయన ఆ పాము కాటుకే గురై సోమవారం మృతి చెందాడు. ఈయనది మండలంలోని పాపాయిపల్లి. స్థానికుల పిలుపుమేర సోమవారం చెట్టిచర్లలో నాగుపామును పట్టుకున్నాడు. రాణిపేటలో ఆడిస్తుండగా అది మార్కును కాటేసింది. దాన్ని కాటును లెక్క చేయకుండా ఇంటికెళ్లి నిద్రపోయాడు. సాయంత్రానికి అనారోగ్యానికి గురయ్యాడు. కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడు. మృతునికి భార్య ప్రసూనాంబ, ఇద్దరు కొడుకులు ఉన్నారు.



మెడలో పాముతో మార్కు (పాత చిత్రం)

31న ప్రభుత్వ ఐటీఐలో ప్రాంగణ ఎంపికలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలు నగరంలోని ప్రభుత్వ బాలుర ఐటీఐలో ఈ నెల 31న ప్రాంగణ ఎంపికలు ఉంటాయని ప్రిన్సిపల్ ఎంవీ నాగేశ్వరరావు తెలిపారు. ఐటీఐ ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, మోటారు మెకానిక్, డీజిల్ మెకానిక్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులన్నారు. 18 నుంచి 22 ఏళ్లలోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. పలు సంస్థలు ఎంపికల్లో పాల్గొంటాయన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు పదో తరగతి, ఐటీఐ ఉత్తీర్ణత పత్రాలు, ఆధార్‌కార్డు నకలు, ఆరు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, బ్యాంకు పాస్‌పుస్తకం నకళ్లతో ఉదయం 11.30 గంటలకు బాలుర ఐటీఐ ప్రాంగణానికి హాజరు కావాలన్నారు.

11 నుంచి సమ్మేటివ్-1 పరీక్షలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సెప్టెంబరు 11 నుంచి 18వ తేదీ వరకు సమ్మేటివ్-1 పరీక్షలు నిర్వహించనున్నట్లు డీఈవో విజయభాస్కర్, డీసీఈబీ కార్యదర్శి హనుమంతరావులు తెలిపారు. ప్రాథమిక పాఠశాలల్లో ఒకటి నుంచి అయిదో తరగతి వరకు విద్యార్థులకు సెప్టెంబరు 14 నుంచి 18వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. 19 నుంచి 30వ తేదీ వరకు దసరా సెలవులు ఉంటాయని చెప్పారు. అక్టోబరు 1న ఆదివారం, 2న గాంధీ జయంతి సెలవులు ఉండడంతో పాఠశాలలు మూడో తేదీన పునఃప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. అన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఈ నెల 30లోగా డీసీఈబీకి కాంట్రిబ్యూషన్ చెల్లించాలని కోరారు.

చెల్లని చెక్కు కేసులో జైలు

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: తీసుకున్న బాకీ చెల్లించే నిమిత్తం ఇచ్చిన చెక్కు చెల్లని కేసులో నిందితురాలు ఒంగోలుకు చెందిన దారా పుష్పలతకు ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి ఎం.సుధ జైలుశిక్ష విధించారు. నిందితురాలు తన అవసరాల నిమిత్తం ఒంగోలుకు చెందిన పుల్లంశెట్టి శ్రీనివాసులు వద్ద రూ. నాలుగు లక్షలు అప్పుగా తీసుకున్నారు. ఈ మొత్తం చెల్లించేందుకు ఆమె 2015 ఫిబ్రవరి 9న రూ. మూడు లక్షలకు చెక్కు ఇచ్చారు. నగదుగా మార్చుకునేందుకు శ్రీనివాసులు బ్యాంకుకు తీసుకెళ్లగా నిందితురాలి ఖాతాలో తగినంత నిల్వ లేకపోవడంతో చెక్కు చెల్లలేదు. ఈ విషయాన్ని నోటీసు ద్వారా తెలిపినప్పటికీ సరైన స్పందన లేకపోవటంతో బాధితుడు కోర్టులో ఫిర్యాదు చేశారు. విచారించిన మెజిస్ట్రేటు నిందితురాలిపై నేరం రుజువు కావడంతో ఆరు నెలలు జైలు శిక్ష విధించారు. రూ. అయిదు వేలు జరిమానా వేశారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

చీమకుర్తి, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం ఢీకొని ఓ వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. చీమకుర్తి గాంధీనగర్ నక్కలవాగు ప్రాంతంలో సోమవారం సాయంత్రం ఈ సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై జి.వి.చౌదరి తెలిపిన వివరాల ప్రకారం ఒంగోలు మండలం చెరువుకొమ్ముపాలేనికి చెందిన పూసపాటి కోటిరెడ్డి (69) గత కొన్నేళ్లుగా చీమకుర్తిలోని తమ కుమార్తె, సహకార సంఘం అధ్యక్షురాలు శ్రీదేవి వద్ద ఉంటున్నారు. సోమవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో కర్నూలు రహదారిలో నడిచి వెళ్తుండగా... పొదిలి వైపు నుంచి వస్తున్న ద్విచక్ర వాహనదారుడు ఆర్టీసీ బస్సును అధిగమించే క్రమంలో కోటిరెడ్డిని ఢీకొన్నాడు. తీవ్రంగా గాయపడిన ఆయన సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. పొదిలికి చెందిన ద్విచక్ర వాహన దారుడు దేవరకొండ ఆంజనేయులు గాయపడ్డాడు. ఆయనను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అప్పటి వరకు ఇంట్లో వారితో మాట్లాడి రోడ్డుపైకి వచ్చిన కోటిరెడ్డి ఇలా దుర్మరణం పాలవ్వడంతో స్థానికంగా విషాదం నెలకొంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



కోటిరెడ్డి మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

అనంత విజయ ఢంకా

తడ'బ్యాటు'తో కర్నూలు జట్టుకు ఘోర పరాజయం 201 పరుగులతో అనంతపురం ఘన విజయం



అనంతపురం- కర్నూలు జట్ల మధ్య మ్యాచ్‌లో ఓ దృశ్యం

ఒంగోలు కర్నూల్‌రోడ్డు, న్యూస్‌టుడే: ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన అనంతపురం జట్టు కర్నూలు జట్టుపై ఇన్నింగ్స్ 201 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. అండర్- 16 విభాగంలో ఒంగోలు సీఎస్‌ఆర్ శర్మ కళాశాల మైదానంలో జరుగుతున్న గ్రూప్- బి మ్యాచ్‌లో రెండో రోజు మంగళవారం మ్యాచ్ ఫలితం తేలిపోయింది. బౌలింగ్‌లో విఫలమై అనంతపురం జట్టుకు భారీ స్కోరును సమర్పించిన కర్నూలు జట్టు బ్యాటింగ్‌లోనూ తడబడింది. 28 పరుగులకే సాయిహరిహరన్ రూపంలో తొలి వికెట్ కోల్పోయినా.. వన్ డౌన్ బ్యాట్స్‌మెన్ డి. కరణ్‌సాయి రెడ్డితో కలిసి మరో ఓపెనర్ ఎం. మహేంద్ర బాబు ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. వీరి నిలకడైన బ్యాటింగ్‌తో సాఫీగా సాగుతున్న ఇన్నింగ్స్‌కు 72 పరుగుల వద్ద బ్రేక్ పడింది. 23 పరుగులతో నిలదొక్కుకున్న ఎం. మహేంద్రబాబును బౌల్డ్ చేసి అనంతపురం రైట్‌ఆర్మ్ లెగ్ స్పిన్నర్ మీరజ్‌కుమార్ 44 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరదించాడు. ఆపై కర్నూలు బ్యాట్స్‌మెన్ పెవిలియన్‌కు క్యూకట్టటంతో 47.4 ఓవర్లలో 115 పరుగులకు జట్టు ఆలౌటై ఫాలోఆన్ ప్రమాదంలో పడింది. ప్రత్యర్థికి 278 పరుగుల తొలి ఇన్నింగ్స్ అధిక్యాన్ని సమర్పించిన కర్నూలు జట్టు రెండో ఇన్నింగ్స్‌లో మరింత విఫలమైంది. 41.5 ఓవర్లలో 77 పరుగులకే ఆలౌటై 201 పరుగుల తేడాతో కర్నూలు జట్టు పరాజయంపాలైంది. అనంతపురం జట్టులోని బౌలర్లు మీరజ్‌కుమార్, ఎస్ఎండీ కమిల్‌లు రెండు ఇన్నింగ్స్‌లో చెరో నాలుగు వికెట్లు తీశారు.

4.5 ఓవర్లలో కుప్పకూలిన కర్నూలు

ఆరు వికెట్ల నష్టానికి 368 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బ్యాటింగ్ ప్రారంభించిన అనంతపురం జట్టు 4.5 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయింది. 25 పరుగులు జోడించి 393/9 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. తొలిరోజు 77 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన కమిల్ రెండు పరుగులు జోడించి 79కే అవుటయ్యాడు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్‌తో బౌలింగ్‌లో విజృంభించి ఎనిమిది వికెట్లతో మ్యాచ్ స్వరూపాన్ని మార్చాడు. తొలి ఇన్నింగ్స్‌లో 18-7-29-4, రెండో ఇన్నింగ్స్‌లో 13.5-7-15-4 సంచలన బౌలింగ్‌తో జట్టు విజయంలో కమిల్ కీలకపాత్ర పోషించాడు. కర్నూలు జట్టుపై సాధించిన ఇన్నింగ్స్ విజయంతో ఏడు పాయింట్లు దక్కించుకున్న అనంతపురం జట్టు 29 పాయింట్లతో పూల్‌లో అగ్రస్థానంలో ఉంది.



కార్యకర్తలతో కలిసి విజయసూచిక చూపుతున్న ఎమ్మెల్యే జనార్దనరావు

జగన్ అహంకార ధోరణికి చెంపపెట్టు!

నంద్యాల విజయంపై తెదేపా జిల్లా అధ్యక్షుడు దామచర్ల

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: వైకాపా నాయకుడు వైఎస్ జగన్ అహంకార ధోరణికి నంద్యాల ప్రజలు తగిన బుద్ధి చెప్పారని జిల్లా తెదేపా అధ్యక్షులు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అన్నారు. నంద్యాలలో తెదేపా ఘనవిజయం సాధించిన సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. దామచర్ల కేకును కోసి, ఆనందోత్సాహాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ జగన్‌కు పెద్దలంటే ఏ మాత్రం గౌరవం లేదన్నారు. ముఖ్యమంత్రిని కాల్చేయండని మాట్లాడటం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఇదే తీరుగా వ్యవహరిస్తే ఆ పార్టీలో ఎవరూ మిగలరని అన్నారు. 2019 ఎన్నికల్లో కూడా తెదేపా విజయం సాధిస్తుందని, మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా, నగర నాయకులు పాల్గొన్నారు. బాణసంచా కాల్చి ఉత్సాహాన్ని ప్రదర్శించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో నంద్యాలలో విజయంపై సంబరాలు చేసుకున్నారు.

వాన నీరు ఒడిసిపట్టు

ఇక్కట్లు తప్పేట్టు..!

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: సాగర్ నీరు ఎప్పుడొస్తుందోనని ఎదురు చూసే బదులు.. అందుబాటులో ఉన్న నీటి వనరులను వినియోగించుకుంటే దాహం తీర్చుకోవచ్చని ఒక ఉద్యోగి ప్రయోగాత్మకంగా నిరూపించారు. సోమవారం సాయంత్రం ఒంగోలు నగరంలో పెద్ద వర్షం కురిసింది. అల్లూరి సీతారామరాజు వీధిలో నివాసం ఉంటున్న కృష్ణమోహన్ అనే విద్యాశాఖ ఉద్యోగి తన ఇంటి ఆవరణలో ప్లాస్టిక్ డ్రమ్ము ఏర్పాటు చేశారు. మిద్దె నుంచి వచ్చే నీరు మొత్తం ఆ డ్రమ్ములోకి చేరేలా చేశారు. రెండు పైపులను డ్రమ్ములకు ఏర్పాటు చేసి.. ఇంటి ఆవరణలో ఉన్న సంప్‌నకు అనుసంధానించారు. అంతే.. గంట వ్యవధిలోనే సంప్ నిండిపోయింది. అక్కడి నుంచి మోటారు ద్వారా ఇంటి మీద ఉన్న ట్యాంకుకు నీరు నింపారు. ఆ నీరు నాలుగు రోజులపాటు తమ కుటుంబ అవసరాలకు సరిపోతుందని కృష్ణమోహన్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. తన ప్రయోగాన్ని వాట్సాప్ ద్వారా 'న్యూస్‌టుడే'కు పంపారు. నీరు రాలేదని ఎదరు చూసేకంటే.. స్వచ్ఛమైన నీటిని ఇలా ఒడిసి పట్టుకోవచ్చని చెబుతున్నారు. మీరూ ప్రయత్నించండి.



డ్రమ్ముల ద్వారా నీటిని ఒడిసిపట్టి సంపులోకి పంపుతున్న దృశ్యం

కేంద్ర సమాచార కమిషనర్ రాక

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: కేంద్ర సమాచార హక్కు కమిషనర్ మాడభూషి శ్రీధర్ ఆచార్యులు ఈ నెల 30వతేదీ జిల్లాలో పర్యటించనున్నారని డీఆర్వో ప్రభాకరరెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు రంగా భవన్‌లో సమాచార హక్కుపై అవగాహన కోసం విశ్వయువక్ కేంద్ర, ఏకలవ్య ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. తిరిగి సాయంత్రం రోడ్డు మార్గంలో గన్నవరం చేరుకుంటారని వివరించారు.

నేడు ఓడీఎఫ్‌పై మహిళలకు

అవగాహన సదస్సు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని గ్రామాల్లో ఎంపిక చేసిన స్వయం సహాయక సంఘాల మహిళలకు స్థానిక దక్షిణ బైపాస్ సమీపంలోని పాత జడ్పీ కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం పది గంటలకు ఓడీఎఫ్‌పై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో సాయికుమారి తెలిపారు. మరుగుదొడ్ల నిర్మాణం జియో ట్యాగింగ్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె చెప్పారు.

వైద్య విద్యార్థులకు మానసిక నిపుణులతో కౌన్సెలింగ్

రిమ్స్‌లో మెడికో ఆత్మహత్య సంఘటనతో నిర్ణయం ఆసుపత్రిలో సీటీస్కాన్, గ్యాస్ట్రోస్కోపీ పరీక్షలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలు రిమ్స్ వైద్య కళాశాల విద్యార్థి చదువులో ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకోవడం ఎంతో బాధాకరమని, ఇకపై రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలల్లో మానసిక నిపుణుల ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ సెల్ ఏర్పాటు చేయబోతున్నామని వైద్య విద్యా డైరెక్టర్ డాక్టర్ ఎన్.సుబ్బారావు తెలిపారు. సోమవారం డీఎంఈ రిమ్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా తనను కలిసిన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. ఒక విచారణ పనిపై వచ్చానని, దానితోపాటు రిమ్స్‌లో వసతులు, సేవలను పరిశీలించినట్లు పేర్కొన్నారు. నగరంలో వైద్య విధాన పరిషత్తు ఆధ్వర్యంలో నడుస్తున్న మాతా శిశు వైద్యశాలను రిమ్స్‌లో విలీనం చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సూచించారని.. దానికి సంబంధించి రిమ్స్‌లో వసతులు, సిబ్బంది లభ్యత గురించి పరిశీలించాలని ఆదేశాలిచ్చారన్నారు. ఇక్కడి అధికారుల నుంచి సమాచారం సేకరించామన్నారు. ప్రసూతీ విభాగంలో 60 పడకలు ఉండగా- వంద పడకలకు సరిపోయే రోగులు వస్తున్నారని అన్నారు. మాతా శిశు వైద్యశాలను కూడా విలీనం చేస్తే అవసరమైన సిబ్బందిని నియమించడం, వసతి అవసరమవుతుందన్నారు. దీనిపైనా ఒక నివేదిక తయారు చేసి మంత్రికి సమర్పిస్తామన్నారు.



రిమ్స్‌లోని ప్రసూతీ వార్డును పరిశీలించి రోగులతో మాట్లాడుతున్న డీఎంఈ

త్వరలోనే కొత్త యంత్రం

రిమ్స్‌లోని సీటీస్కాన్ యంత్రం పని చేయకపోవడంతో కొత్తది కొనుగోలు చేసేందుకు టెండర్లు పిలిచారని, త్వరలోనే ఏర్పాటవుతుందని డీఎంఈ అన్నారు. గ్యాస్ట్రోస్కోపీ యంత్రం తిరిగి పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం కొత్తగా అన్ని జిల్లా కేంద్రాల్లోని ఆసుపత్రుల్లో మహా ప్రస్తానం వాహనాలను ఏర్పాటు చేస్తోందన్నారు. ఒంగోలుకు రెండు వాహనాలు మంజూరు చేశామన్నారు. ఆసుపత్రిలో మృతి చెందితే.. సదరు మృతదేహాలను నేరుగా వారి స్వగ్రామానికి ఉచితంగా ఈ వాహనాల్లో తీసుకువెళతారన్నారు. అనాథ శవాలను శ్మశానానికి తరలించేందుకూ వినియోగిస్తారన్నారు. మరో వారంలో వాహనాలు అందుబాటులోకి వస్తాయన్నారు. తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలు ప్రసూతీ మహిళలు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. రిమ్స్‌లో పొరుగు సేవల నియామకాలు నిలిపివేసిన విషయమై ప్రశ్నించగా- ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకున్నాక నియామకాలు చేపడతామన్నారు. పోస్టులు తీసుకున్నాక, జీతాల సమస్య రాకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. డీఎంఈతోపాటు సూపరింటెండెంట్ రాజేశ్వరరావు, ఆర్ఎంఓలు కేసీటీ నాయక్, ఎం.సుబ్బారావు, ఏడీ సృజన, ఏఓ అనురాధ తదితరులు ఉన్నారు. మొదట డయాలసీస్, ప్రసూతి విభాగం, అత్యవసర విభాగాలను డీఎంఈ పరిశీలించి సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు.

ప్రమాదాన్ని ముందుగా ఊహించగలిగితే దాన్ని అధిగమించినట్లే | **మంచి మాటలు** | మూర్ఖపు పట్టుదల, గుడ్డిగా నమ్మడం తిప్పలకు కారణం



తేనెల తేటల పూదోట

వెయ్యేళ్ల లిఖిత సాహిత్య చరిత్ర ఉంది.. అపార జానపద సాహిత్యం ఉంది.. ఆదికవి నన్నయ్య నుంచి నేటి వరకూ అందరికీ కమ్మదనం పంచిన తేనెల తేటల పూదోట మన తెలుగు. పద్యంగా, గద్యంగా, ప్రబంధంగా, కావ్యంగా, నాటకంగా, నవలగా, వచన కవిత, దీర్ఘ కవిత, మినీ కవిత హైకూలుగా ఎన్నో.. ఎన్నెన్నో ప్రక్రియలుగా అలరించిన అమ్మభాష- నేడు మన వారి పరభాషా వ్యామోహంతో ఆదరణ కోల్పోతోంది. వ్యవహారిక భాషోధ్యమకారుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా.. ప్రస్తుత రోజుల్లో తెలుగుభాషకు ప్రాధాన్యం తగ్గడానికి, ఆంగ్ల భాషపై మోజు పెరగడానికి గల కారణాలు- భాషా పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కొందరు భాషా పండితులు తమ మనోభావాలను ఇలా పంచుకున్నారు.

– న్యూస్‌టుడే, అద్దంకి, పంగులూరు

◗ పరభాషా వ్యామోహం తగదు
◗ ప్రభుత్వాలు ఆలోచించాలి

తెలుగును ఉపాధి భాషగా మార్చాలి



తెలుగు భాషపై మక్కువ తగ్గి, పరభాషపై ప్రజల్లో వ్యామోహం పెరుగుతోంది. ఇది అక్షరసత్యం. మన మాతృభాషపై అందరికీ మక్కువ కలగాలంటే తెలుగు భాషలోనే ఉద్యోగాలను సృష్టించుకోవాలి. వ్యాపారం మొత్తం స్థానిక భాషలోకి రావాలి. పరిపాలన, విద్య, వైద్యం, వాణిజ్యం, పాలనా రంగాలపై ఆధారపడే ఉప రంగాల్లోనూ తెలుగును వాడుక భాషగా చేయాలి. న్యాయ వ్యవస్థలో తెలుగులోనే వాద, ప్రతివాదనలు జరగాలి. తీర్పులు సైతం తెలుగులోనే వెల్లడించాలి. ఇలా అన్ని రంగాల్లో తల్లిభాషను అచరిస్తే... సమస్య చాలా వరకూ పరిష్కారమవుతుంది.

– డాక్టర్ అద్దంకి శ్రీనివాస్, కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు భాషా పరిశోధనాధికారి

మనదనే భావన ముఖ్యం

తెలుగు భాష మనదనే భావన అందరిలోనూ కలగాలి. కలిగించాలి.. మాతృభాషపై మమకారం పెంచుకోవాలి. మాట్లాడేవారు లేకుంటే మాతృభాష ఉనికిని కోల్పోతుందన్న సత్యాన్ని అందరూ గ్రహించాలి. అప్పుడే వాడుక భాషగా తెలుగు పది కాలాలపాటు బతికి ఉంటుంది. తెలుగు గడ్డపై తెలుగును మాట్లాడేందుకు ప్రతి వ్యక్తి తనవంతుగా ముందుకు రావాలి.



– పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, ఉపాధ్యాయుడు, గజల్, పద్య రచయిత

అడుగడుగునా నిరాదరణ

నిత్య వ్యవహారంలో తెలుగు భాషకు నిరాదరణ ఎదురవుతోంది. అమ్మ గోరు ముద్దలు తినిపిస్తూ నేర్పిన అమృతమైన భాష.. మన వారికి పాశ్చాత్య వ్యామోహంలో చేదుగా మారిపోతోంది. ఇది ఎంతైనా దురదృష్టకరం. తెలుగు జాతిలో తెలుగు భాష లేనప్పుడు మనం ఏ జాతి వాళ్లమో ఆలోచించుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. మాతృభాషలో మాట్లాడటమే అవమానంగా కొందరు భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలి. వాడుక భాషపట్ల మక్కువ పెంచుకోవాలి.



– విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, చారిత్రక పరిశోధకులు

తల్లిని మరిచిపోతామా?

ఉద్యోగాల కోసం పరభాషలను ఆదరించడం మంచిదే. కానీ, మాతృభాషకు ద్రోహం చేస్తే జాతి క్షమించదు. అది కన్నతల్లిని మరిచిపోవడంతో సమానం. వర్తమానంలో కళ్లు తెరవకపోతే, భవిష్యత్తులో శూన్యమవుతాం. ఈ విషయాన్ని అందరూ గుర్తించాలి. ఇప్పటికైనా అమ్మభాష పరిరక్షించుకు ప్రతి ఒక్కరూ నడుం కట్టాలి. అప్పుడే తెలుగు జాతికి, మనదైన సంస్కృతికి జీవం.



– జ్యోతిష్మతి, విద్యాధికురాలు, కవయిత్రి

తెలుగు మాట్లాడితే నేరమా?



తెలుగు మాట్లాడితేనే కొన్ని విద్యాసంస్థలు విద్యార్థులను శిక్షిస్తున్నాయి. అలాంటి సంఘటనలు జిల్లాలోనూ జరిగాయి. తెలుగులో మాట్లాడితే నేరమా? ఆంగ్ల భాషను బలవంతంగా రుద్దడం ఎంత వరకూ సబబో పెద్దలు ఆలోచించాలి. మనభాషను మనం ప్రేమించాలి. ఇతర భాషలను గౌరవించాలి. మన వాడుక భాషలోని ఔన్నత్యాన్ని ఇతరులతో పంచుకోవాలి. అప్పుడే అమ్మభాషకు, మన ఉనికికి ఢోకా ఉండదు. ఆ దిశగా వ్యక్తులు, ప్రభుత్వం ఎవరిస్థాయిలో వారు అవరళ కృషి జరపాలి.

– భూసుపల్లి వెంకటేశ్వర్లు

తెలుగు... గుండె తలపు

◗ నేడు తెలుగుభాషా దినోత్సవం

పద్యానికి మకుటం వొలుకుల

◗ అమ్మభాషతోనే జాతికి వెలుగు



వేటపాలేనికి చెందిన డాక్టర్ వొలుకుల శివశంకరరావు తిమ్మసముద్రం గోరంట్ల సంస్కృత కళాశాల ప్రధానాచార్యులుగా సేవలందించి, ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈయనకు చిన్ననాటి నుంచి తెలుగుభాషంటే ఎనలేని మక్కువ. చదవని పద్య, వచన, గ్రంథాలు లేవు. ఏదైనా పద్యాన్ని కాసేపు చూస్తే చాలు. ధారణ చేసేస్తారు. ఈయన ప్రతిభను గమనించిన ఎంపీ మాగంటి మురళీమోహన్ 1997లోనే రవీంద్ర భారతిలో పద్యధారణ సభ పెట్టించి గిన్నిస్‌బుక్ రికార్డు అందుకునేలా ప్రోత్సహించారు. భాగవతం, భారతం, పంచ మహాకావ్యాల(ఆముక్త మాల్యద వగైరా)ల్లోని పద్యాలు ఉత్తుంగ ప్రవాహంలా, రాగాలతో, స్పష్టమైన చంధస్సుతో ఆయన గళం నుంచి ప్రవాహంలా జాలువారుతాయి. 1112 పద్యాలు ఆపకుండా చెప్పి డాక్టర్ వొలుకుల అందరినీ ఆశ్చర్యపరిచారు. అమ్మభాష ఆసరాగా ఈయన అందుకోని పురస్కారాలు లేవు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు సన్మానాలతో ఆయనను గౌరవించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మొదలు ప్రజా గాయకుడు గద్దర్ వరకూ వొలుకులను అభినందించని వారు లేరు. రాష్ట్రంలో గత రెండు దశాబ్దాల నుంచి జరిగిన అన్ని తెలుగు భాషా మహోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ గౌరవమంతా తనకు తెలుగు భాష వల్లే వచ్చిందని శివశంకర్ వినమ్రంగా చెబుతారు.

తొలి తెలుగు పద్యం

తరువోజ పురుడు పోసుకున్న గడ్డ మనది. ఆంధ్ర మహాభారతం అరణ్య పర్వం పూర్తి చేసుకుని తెలుగు ప్రజల హృదయానికి చేరిందీ ఈ నేల నుంచే.. అంతేనా.. ఇక్కడ నీటి తరంగాలు అక్షర సవ్వడి చేస్తాయి. జలపాతాలు కావ్య ఘోష వినిపిస్తాయి. నల్లమల గిరులు కవితా విరులు కురిపిస్తాయి. నల్లరేగడి భూములు పల్లె పదాలను ఒడిసి పడితే.. ఇసుక పర్రలు ఎర్రని విప్లవాక్షరాలకు నిలయమవుతాయి. ఇలా.. మన జిల్లా ఆనాటి నుంచి ఈనాటి వరకూ తెలుగు భాషాభిమానాలకు పెట్టిన కోటగా ఉంటుండగా- కవులందరూ తమ ప్రాచీన ఖ్యాతిని గ్రహిస్తూనే నూతనత్వానికి బాటలు వేస్తున్నారు. కవులు, కవయిత్రులు, 50కిపైగా సాహిత్య సంస్థలు భాష కోసం తమవంతు కృషి చేస్తున్నాయి. నేడు వ్యవహారిక భాషోధ్యమకారుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా, తెలుగుభాషా దినోత్సవం జరుపుకొంటూ మనందరం మరోమారు భాషా పరిరక్షణకు కంకణబద్ధులవుతున్న వ్యక్తులు, సంస్థలపై 'న్యూస్‌టుడే' కథనం.

– న్యూస్‌టుడే, ఒంగోలు లాయరుపేట

మూడు భాషల బిడ్డ... తెలుగే మిన్న

◗ గుండ్లకమ్మ తీరం నిండా భాషాభిమానమే



తాళ్లూరు మండలం, తూర్పు గంగవరంలో 1949లో జన్మించిన షేక్ మహబూబ్ జాన్ మాతృభాష ఉర్దూ. చదివింది ఎం.ఎ., హిందీ, పలు హిందీ గ్రేడ్‌లు. వృత్తి హిందీ ఉపాధ్యాయుడు. కానీ, ఆయనకు తెలుగంటే ప్రాణం. బాల్యంలో చిన్న కవితతో ప్రారంభమైన ఈయన రచనా ప్రస్థానం ఇప్పటికీ 50 ఏళ్లుగా నిరంతరంగా కొనసాగుతోంది. ఇంత వరకూ మహానది, రాతిపూలు, పున్నమిపూలు, పుణ్య ప్రకాశం తదితర 27 కవితా, కథా సంపుటాలు తీసుకువచ్చారు. తల్లిదండ్రులు హసన్- పాతిమా పేర్ల మీద ఎందరో కవులను సత్కరించారు. చిన్నారులు, కళాశాల యువతలో భాషాభిమానాన్ని రగిలిస్తున్న జాన్ సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంతో సత్కరించారు. 2000 సంవత్సరంలో జిల్లా యంత్రాంగం జాన్‌ను ఎర్రన సాహితీ పురస్కారంతో గౌరవించింది. తెలుగే మన జాతి వెలుగు. మన గుండె తలుపు అంటారు.


సునీత.. 'ఇట్లు ఓ ఆడ పిల్ల'



మార్టూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తున్న గంగవరపు సునీతకు చిన్నతనం నుంచే కవితావేశం ఉండేది. తన తండ్రి జోసెఫ్.. దానిని అక్షరాల్లోకి ప్రవహింపజేయడంతోపాటు భావ సాయం అందించారు. క్రమేపీ అది కవితగా మారేది. ఒక చిన్నారిలో ఉన్న తెలుగుభాషాభిమానానికి సరైన దారిని ఏర్పరిస్తే, వారే రచయిత్రులు, కవయిత్రులుగా మారుతారనేందుకు సునీత ఉదాహరణ. అలా ప్రారంభమైన ఆమె ప్రస్థానంలో 100 కవితలు చేరాయి. ప్రకృతి, మానవ జీవన వైవిద్యాలు.. ముఖ్యంగా సమాజంలో మహిళల పట్ల వివక్ష, జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు, అత్తింటి ఆరళ్లు, వరకట్న బాధల నేపథ్యంగా 'ఇట్లు ఓ ఆడపిల్ల' అనే కవితా సంపుటాన్ని తీసుకువచ్చారు. ఆ సంపుటి మహిళా ఉద్యమకారిణి కారిణిదేవి, ఆచార్య ఎండ్లూరి సుధాకర్‌లాంటి వారంతా ప్రశంసించారు. భాష మనది కాబట్టి.. దానిలో నా భావాలను స్పష్టంగా పలికించగలిగా. ఇంకే భాషలోనూ మనం మన ఆలోచనలు. ఇంత స్పష్టంగా చెప్పలేమంటున్న సునీతను మనమూ అభినందిద్దామా.



కవితా సంకలనం, ఇట్లు ఓ..ఆడపిల్ల



సాహితీ ఉపాధ్యాయుడు 'మద్దిరాల'

కంకణాల పల్లెలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మద్దిరాల శ్రీనివాసులు పాఠశాలకు వస్తున్నారంటే చాలు.. చిన్నారులందరూ ఆయన చుట్టూ చేరుతారు. కొందరు కథ చెప్పమంటే, మరికొందరు తెలుగు కవిత, పాట నేర్పమంటారు. ఎందుకంటే ఆయన చక్కటి సాహితీవేత్త. చిన్నతనంలోనే కవిత్వ కుసుమాలను చేత బట్టిన మద్దిరాల... ఇప్పుడు ఏకంగా పుస్తక వనాన్నే సృష్టించారు. 100 గేయాలు, 1000 పద్యాలు, 5 నాటికలు, 15 కథలు, ఆరు కథానికలు, 500 సమస్యా పూరణాలు.. ఇలా చెప్పుకొంటూపోతే.. ఆయన రచనలే గ్రంథాలుగా మారుతాయి. పెద్దవాళ్ల కోసం ప్రౌఢ కవిత్వం రాసే మద్దిరాల.. చిన్నారుల కోసం లలితమైన సరళ కవిత్వం అందించడంలో దిట్ట. తాను ఎక్కడ పని చేస్తున్నా, అక్కడ విద్యార్థినీ విద్యార్థులకు తెలుగు భాషలోని మధురిమలు అందిస్తారు. వారిని భాషాభిమానులుగా మారుస్తారు. మద్దిరాల 2009లో జిల్లా స్థాయి తెలుగు మహాసభల్లో, 2008 ఎయిర్ ఇండియా రాష్ట్ర స్థాయి పురస్కారం.. ఇలా ఎన్నో పురస్కారాలను అందుకున్నారు. భాష మన సంస్కృతికి, ప్రగతికి వారధి. దానిని కోల్పోకూడదు. చిన్నారుల నుంచే మనం వారిలో భాషపై మమకారం కలిగించాలి అంటారు.



ఛందస్సు పరిగెత్తుకొచ్చింది..

సంతనూతలపాడు మండలం రుద్రవరంలో 1935లో జన్మించిన శనగపల్లి సుబ్బారావు కేవలం అయిదో తరగతే చదివారు. చిన్నపాటి వ్యాపారంతో కుటుంబాన్ని అభివృద్ధి చేశారు. కానీ, ఆయనలోని భాషాభిమానం చూస్తే తెలుగులో పట్టాలు పొందిన వాళ్లు సైతం ముక్కున వేలేసుకోవాల్సిందే. 1952లోనే తన గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేశారు. ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు ఎన్నికల్లో పోటీ చేస్తే, ఆయన గెలుపునకు ఇంటింటి ప్రచారం చేసిన శనగపల్లికి జాతీయ, భాషాభిమానాలు మెండు. అవే ఆయన్ను కలం పట్టించి పద్య కవిగా మార్చాయి. పెద్దగా చదువుకోకపోయినా.. భాషపై ఆయనకున్న అభిమానాన్ని చూసి గురువులు, లఘువులు, ఛందస్సు పెరిగెత్తుకుంటూ వచ్చాయి. జీవనయానం, అమృత వర్షిణి, జీవన రేఖ, మనోరంజని తదితర పద్య కావ్యాలు తీసుకువచ్చిన శనగవరపును విజయవాడ, గుంటూరు, జిల్లా రచయితల సంఘాలు, వాసవీక్లబ్(పెనుగొండ) మొదలైన సంస్థలు పురస్కారాలతో సత్కరించాయి.




పాలనలో తెలుగు భాషకు పట్టం

సంతపేటలోని భూగర్భ, జలగణన శాఖ కార్యాలయానికి వెళ్లామనుకోండి. గోడల మీద చిన్న చిన్న తెలుగు నినాదాలు కనిపిస్తాయి. సిబ్బంది సైతం తెలుగులో అధికారిక ఉత్తర, ప్రత్యుత్తరాలు జరిపేందుకు ప్రాధాన్యం ఇస్తారు. ఉప సంచాలకులు ఎం.నాగేశ్వరరావు తమ కార్యాలయంలో రోజు వారీగా తెలుగు వాడకాన్ని ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంటారు. జిల్లా పరిపాలనాధికారి(కలెక్టరేట్)కు పంపే నివేదికలన్నీ తెలుగులోనే ఉండేలా చూస్తారు. ఇలా వీరిశాఖ ఏటా 60 నుంచి 80 శాతం వరకూ తెలుగు వినియోగానికి కృషి చేస్తోంది. కంప్యూటర్‌లో తెలుగు ఫాంట్ ఉంటాయి. ప్రజలకు కావాల్సిన సమాచారాన్ని తెలుగులోనే ఇస్తున్నారు. ఈ రోజు.. ఇలా కార్యాలయ అధికారులు, ఉద్యోగులు తెలుగు ఉపయోగించేలా ఆసక్తి కలగడానికి ప్రధాన కారణం.. అంతకు ముందు ఉప సంచాలకులుగా సేవలందించిన మక్కెన ఆంజనేయులు, దొంతిరెడ్డి వేమారెడ్డి. వారి హయాంలో ప్రారంభమైన తెలుగు వినియోగం.. ఆ తర్వాత వచ్చిన అధికారులూ మరింత ముందుకు తీసుకువెళ్లారు.. తీసుకువెళుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వివిధ పనులపై తమ కార్యాలయానికి వచ్చే రైతులు సైతం.. ఇక్కడ తెలుగు భాష ఉపయోగించడం చూసి అధికారులను మనసారా అభినందిస్తున్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఇలాగే ఉండాలని కోరుకుందాం.



తెలుగు వాడుకపై సిబ్బంది ఆసక్తి

కంప్యూటర్‌లో తెలుగు వినియోగం





తెలుగు చిత్ర ఫలకాలు

పోలీసు శాఖ.. హోదా ఏదైనా సరే, నిత్యం పని ఒత్తిడే.. క్షేత్ర స్థాయిలో పనిచేసే కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లకైతే ఊపిరిసలపనంత.. చివరకు ఇంట్లో శుభకార్యాలకు ఒక్క రోజు సెలవు కావాలన్నా ఎన్ని అగచాట్లు పడాలో వారికి తెలిసినంతగా ఎవరికీ తెలీదు. ఇలాంటి కఠినమైన ఉద్యోగ జీవితంలో పెద్ద విజయాలు సాధించినా చిన్నపాటి ప్రశంసకూ నోచుకోలేరు. అలా సరిపెట్టుకుని నెట్టుకురావాల్సిందే.. జిల్లా ఎస్పీగా భూసారపు సత్య ఏసుబాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత కొంత మార్పు మొదలైంది. క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బంది కష్టాన్ని గుర్తించి.. వారిని సత్కరించాలని భావించారాయన. ఆ ఆలోచనతోనే బెస్ట్ పోలీసు ఆఫ్ ది వీక్ అవార్డును ప్రవేశపెట్టారు. ఇప్పటికి ముగ్గురు ఆ అవార్డును అందిపుచ్చుకున్నారు. ఇంతకూ వారేం సాధించారో తెలుసుకుందామా...

- న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

రక్షకులు

◗ శోధన.. సమయ స్ఫూర్తి
◗ ఉత్తమ సేవలకు ప్రశంసలు
◗ బెస్ట్ పోలీస్ ఆఫ్ ది వీక్ పురస్కారం

హమ్మయ్య.. ప్రాణం నిలిచింది

ఆ రోజు మిట్ట మధ్యాహ్నం.. సుమారు 1.30 గంటల సమయం. ఒంగోలు ట్రాఫిక్ స్టేషన్ కానిస్టేబుల్ కండ్లగుంట రమేష్‌బాబు స్థానిక కర్నూలు రోడ్డు ఫ్లైఓవర్ కూడలిలో ట్రాఫిక్ విధుల్లో ఉన్నారు. అంతలో అలజడి.. ఒక వ్యక్తి, ఫ్లైఓవర్ పైన పిట్ట గోడపై నిల్చుని... కిందకు దూకే యత్నంలో ఉన్నాడు. ఆ దృశ్యం చూసిన రమేష్‌కు గుండె ఆగినంత పనైంది. వెంటనే తేరుకున్నాడు. ఆ మార్గంలో వస్తున్న ఆర్టీసీ బస్సును సరిగ్గా సదరు వ్యక్తి నిల్చున్న ప్రదేశంలో ఆపేశాడు. అక్కడే మెట్లు మీద ఉన్న కూలీలను అప్రమత్తం చేశాడు. వారిని బస్సుకు రెండు వైపులా మొహరించాడు. ఒకవేళ సదరు వ్యక్తి ఫ్లై ఓవర్‌పై నుంచి దూకేసినా బస్సు మీద పడేలా, అక్కడ్నుంచి జారిపడినా కూలీలు పట్టుకునేలా ప్రణాళిక వేశాడు. సదరు వ్యక్తితో మాట్లాడుతూ... కిందికి దూకకుండా నిలువరిస్తూనే తన సహచర హోంగార్డును అప్రమత్తం చేసి ఫ్లైఓవర్ పైకి పంపాడు. దీనంతటికి సుమారు పది నిమిషాలు పట్టింది. ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. ట్రాఫిక నిలిచిపోయినా పర్వాలేదు.. ప్రాణాన్ని కాపాడితే చాలు అనుకున్నాడు రమేష్. ఇంతలో సదరు హోంగార్డు ఆ ప్రాంతానికి వెళ్లాడు. దూకే ప్రయత్నంలో ఉన్న వ్యక్తిని చాకచక్యంగా ఫ్లైఓవర్ పట్టిగోడ మీద నుంచి పక్కకు లాగేశాడు. దాంతో అప్పటి వరకూ ఆ దృశ్యాన్ని ఉత్కంఠగా చూస్తున్నవారంతా ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.



అదనపు ఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న రమేష్‌బాబు

హమ్మయ్యా, ఓ ప్రాణాన్ని రక్షించాం.. అని తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు రమేష్‌బాబు.. కానీ, ఆయన చూపించిన సమయస్ఫూర్తికి బెస్ట్ పోలీస్ ఆఫ్ ది వీక్ అవార్డు వరించింది. నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన రమేష్‌బాబు 2011 బ్యాచ్ కానిస్టేబుల్.. గతంలో ఒంగోలు ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో పనిచేశారు. ప్రస్తుతం ట్రాఫిక్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు.

రత్నం.. సింగిల్ నంబర్‌కు కళ్లెం..

గోతం వెంకటరత్నం.. గిద్దలూరు వాసి.. 2013 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్.. ఉద్యోగంలో చేరిననాటి నుంచి చీరాల ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్నారు. నేర పరిశోధనలో అసక్తి ఉన్న రత్నం చీరాల ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో పలు కేసుల ఛేధనలో తమ బృందంతో కలిసి పనిచేసి విజయం సాధించారు. పక్కా సమాచారంతో రైళ్లలో నేరాలకు పాల్పడుతున్న ఒక వ్యక్తిని పట్టుకున్నారు. పోలీసు విచారణలో అతడు రైల్వే పోలీసులకు మోస్ట్ వాంటెడ్‌గా తెలియటంతో వారికి అప్పగించారు. చీరాల పట్టణంలో జోరుగా సాగుతున్న సింగిల్ నంబర్ జూదంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. రెండు సార్లు పక్కా సమాచారంతో రెండు బృందాలను అరెస్టు చేయడంలో కీలకంగా వ్యవహరించారు. ఈ ప్రతిభే అతడిని బెస్ట్ పోలీస్ ఆఫ్ ది వీక్‌గా ఎంపిక చేసింది. చీరాల ముంతావారి సెంటర్‌లో ఇటీవల పట్టపగలు జరిగిన ఒక హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్టు విషయంలోనూ కీలకపాత్ర పోషించారు రత్నం.



అవార్డు అందుకుంటున్న జీవీ రత్నం



ఎస్పీ చేతుల మీదుగా సత్కారం అందుకుంటున్న ఎం.ఎం.బేగ్

శోధించి.. సాధించాడు బేగ్

గుడ్లూరు మండలం చేవూరు వద్ద సుమారు నెల రోజుల క్రితం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డుపై ఆగి ఉన్న లారీని కారు వెనుక నుంచి ఢీకొంది. ఈ ఘటనలో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. లారీని నిర్లక్ష్యంగా రోడ్డుపై నిలిపి ప్రమాదానికి కారకుడైన డ్రైవర్- తన వాహనంతో సహా అక్కడి నుంచి ఉడాయించాడు. ఘటనా స్థలంలో కేవలం లారీకి సంబంధించిన ఒక చెక్క ముక్క మాత్రమే లభ్యమైంది. దానిపై ఫిర్ మిలింగే అని రాసి ఉంది. అదొక్కటే ఆధారం.. దాని ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సదరు వాహనాన్ని పట్టుకునేందుకు మూడు బృందాలను ఏర్పాటు చేశారు. కందుకూరు గ్రామీణ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మొఘల్ మహబూబ్ బేగ్, వెంకట్రావు బృందానికి గుంటూరు, విజయవాడ ప్రాంతాల బాధ్యతలు అప్పగించారు. టంగుటూరు సమీపంలోని టోల్‌గేట్ వద్ద నమోదైన సీసీ కెమెరా పుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగారు. అన్నిచోట్లా వాకబు చేశారు. సుమారు వందకు పైగా లారీలను పరిశీలించారు. చివరకు గుంటూరు ఆటోనగర్‌లో లారీని రహస్యంగా దాచి ఉంచి మరమ్మతులు చేస్తున్నట్లు గుర్తించి పట్టుకున్నారు. ఈ కేసును ఛేధించి జిల్లాలోనే తొలి బెస్ట్ పోలీస్ ఆఫ్ ది వీక్ అవార్డు అందుకున్నారు బేగ్. ఈయన యర్రగొండపాలెం వాసి. ప్రస్తుతం కందుకూరు సర్కిల్‌లో నాన్ బెయిలబుల్ వారెంట్ల అమలు బాధ్యతలు చూస్తున్నారు. ఇప్పటికి 110 వారెంట్లలో నిందితులను గుర్తించి వారిని న్యాయస్థానాల్లో ప్రవేశపెట్టి అధికారుల ప్రశంసలు అందుకున్నారు.



అక్క బాటలో నడిచేద్దామా!



ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం

సింధు అక్క తెలిసే ఉంటుందిగా... పరిచయం చేయక్కర్లేని పేరు... బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతోంది.... ఆమధ్య ఒలింపిక్స్‌లో పతకం పట్టేసి బోలెడంత పేరు తెచ్చేసుకుంది... మరి ఇప్పుడైతే ఏకంగా ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజతం సంపాదించేసింది... ఇది మొదటిసారేం కాదు... ఇది వరకే ఈ అక్కకు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రెండు పతకాలొచ్చాయి... అయితే ఇవన్నీ ఒక్కసారిగా వచ్చిపడలేదు.... ఎంతో శ్రమ, సాధనతో సాధ్యమయ్యాయి.... మరి సింధు అక్క అన్ని విజయాలు ఎలా సాధిస్తుందో తెలుసుకుందామా!

ఇన్నిన్ని విజయాలు... భలే భలే పతకాలు... వరుసగా ఒక్కొక్కటిగా సింధు అక్క దగ్గరకొచ్చేస్తున్నాయ్. ఆమె లక్ష్యాలకు గెలుపు సూత్రాలేంటో చూద్దాం.. వాటిని మనమూ పాటించేద్దాం. ఎక్కువ ఇష్టపడుతున్నది అటు ఆటైనా ఇటు చదువైనా గెలుపు మంత్రంతో దూసుకుపోదాం. క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించేద్దాం. ఇంతకీ అక్క ఇందుకు ఏం చేసిందో ముందు చూద్దాం.

సింధు అక్క చిన్నప్పుడు సరదాగా బ్యాడ్మింటన్ ఆట ఆడటం మొదలుపెట్టింది. దానిపైనే ఎంతో ఇష్టం పెంచుకుంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్‌ని ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ల వయసు నుంచే ఈ ఆటలో ముందుకు నడిచింది. అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కష్టపడింది.

నిజానికి ఈ అక్క వాళ్ల అమ్మానాన్న వాలీబాల్ క్రీడాకారులు. చిన్నప్పుడు వాళ్ల నాన్న వాలీబాల్ ఆడుతుంటే పక్కనే ఉన్న కోర్టులో ఈ అక్క బ్యాడ్మింటన్ ఆడేది. ఆ ఆసక్తి మరింత పెంచుకుని బ్యాడ్మింటన్ లోనే శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రకరకాల పోటీల్లో ఆడేది. మీకు తెలుసా? సింధు అక్క అంత చిన్నవయసులోనే ఎప్పటికప్పుడు లక్ష్యాన్ని గురిగా పెట్టుకునేది. తన ముందున్న పోటీనే కసిగా ఆడేది. అలా అండర్ - 10లో ఆడితే అందులో గెలవడమే తన లక్ష్యం. అండర్ - 13లో ఆడుతున్నప్పుడు ఆ స్థాయిలో విజయం సాధించాలి అనుకునేదట. అంచెలంచెలుగా మెరుగ్గా ఆడటం నేర్చుకుంది. ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఒక్కో మెట్టు ఎక్కి ఇలా ముందుకు వెళ్లాల్సిందే.



మనం పరీక్షలకు ముందు ఉదయాన్నే లేచి చదువుకోమంటే మారాం చేస్తాం... కానీ ఈ అక్క తన విజయాల కోసం చిన్నప్పటి నుంచే బోలెడంత సాధన చేసేది. అండర్ - 10 నుంచే గోపీ చంద్ దగ్గర శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రోజూ గంటల తరబడి కష్టపడేది. ఒలింపిక్స్ సమయంలోనైతే మూడు నెలల ముందు నుంచే సాధన చేసేది. ప్రణాళికతో ముందుకెళ్లింది. బలహీనతల్ని అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫిట్‌నెస్ కోసం తనకెంతో ఇష్టమైన ఐస్‌క్రీం, బిర్యానీలాంటి వాటిని తినడం కూడా మానేసిందట. ఒకసారి గెలిచానని అలాగే ఉండిపోకుండా మళ్లీ కొత్త లక్ష్యం పెట్టుకుంటూ దానికోసం మళ్లీ శ్రమిస్తూనే ఉంది.

■ 'ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఓటమితో ఆగిపోవద్దు. కష్టపడాలి. త్యాగాలు చేయాలి. అన్నింటికీ మించి భయం లేకపోవడమే మన అతి పెద్ద బలం' అంటూ మనకు సందేశం ఇస్తోంది సింధు అక్క. మనమూ ఈ అక్కను ఆదర్శంగా తీసుకుందాం. మనకు నచ్చిన రంగంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే ముందుకు నడుద్దాం. ఏమంటారు మరి!?

2012- వరల్డ్ ర్యాంకింగ్స్‌లో చోటు	2013- ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం	2014- ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం	2016- ఒలింపిక్స్‌లో రజతం	2017- తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం

జీవితానికి కొలమానం డబ్బు కాదు సంతృప్తి, సంతోషం

– భర్తృహరి

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Exact = సరైనది
- సుతుడు = కొడుకు

నవ్వుల జల్లులు!

కిట్టు: నాకు చాలా భయంగా ఉందిరా...
బిట్టు: ఎందుకు?
కిట్టు: మన బడిలో ప్రదర్శనకు ఉంచిన బొమ్మను పగలగొట్టేశాన్రా...
బిట్టు: ఎంత పనిచేశావురా. అసలే ఆ బొమ్మ వందేళ్ల క్రితందట.
కిట్టు: అయితే ఫర్వాలేదులే. నేనింకా కొత్తదేమో అనుకున్నా!

టీచర్: రఘూ! ఈ మధ్య బడికి రావట్లేదేంటి?
రఘు: మీరే కదా టీచర్! ఇంటి దగ్గర కష్టపడి చదవమన్నారు!

- బి. రామారావు, నిజామాబాద్

ఒకే ఒకటి

ఆధారాలతో తెలుగు పదాలు నింపండి

1. Poet క
2. Dream క
3. Elephant క
4. Eye క
5. Frog క
6. Stick క
7. Story క
8. Pen క

- కె.గోపాల పిళ్లై, సంతపేట

చిలిపి ప్రశ్న

విదేశాల్లో ఉన్న వారు ఇక్కడి బంధువులతో ఎలా మాట్లాడతారు?

– గుడ్ల అన్నాజీరావు, పొందూరు

ఎవరు భిన్నం?



పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

O	X	B	E	N	O	H	P	O	X	A	S
T	R	I	A	N	G	L	E	M	A	X	A
T	E	P	M	U	R	T	A	C	Y	F	C
K	C	J	Q	K	F	R	C	L	A	L	L
Z	O	L	H	I	I	O	O	C	O	U	A
Y	R	U	O	M	R	P	I	J	L	T	R
P	D	G	B	D	H	N	N	T	L	E	I
I	E	A	I	O	O	A	I	U	E	M	N
A	R	O	N	M	B	P	R	B	C	U	E
N	N	E	R	Z	Y	C	R	A	S	R	T
O	S	A	O	R	G	A	N	A	D	D	F
T	H	R	A	T	I	U	G	O	H	I	K

ACCORDION, BANJO, CELLO, CLARINET, DRUM, FLUTE, GUITAR, HARMONICA, HARP, MARIMBA, ORGAN, PIANO, RECORDER, SAXOPHONE, TRIANGLE, TRUMPET, TUBA, XYLOPHONE

చిలిపిప్రశ్న: నోటితోనే! ఎవరుభిన్నం: a
జవాబులు: ఒకే ఒకటి: 1. కవి 2. కల 3. కరి 4. కన్ను 5. కప్ప 6. కర్ర 7. కథ 8. కలం


డాల్ఫిన్లు గుంపులుగా నిద్రిస్తాయా?



ప్రశ్న: డాల్ఫిన్ల సంగతులేంటి? అవి గుంపులుగా నిద్రిస్తాయట నిజమేనా?

- షేక్ బికారి, హైదరాబాద్

జవాబు: డాల్ఫిన్లు సముద్రపు నీటిలో నివసించే వేల్స్ జాతికి చెందిన అతి తెలివైన క్షీరదాలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా లోతైన సముద్రపు నీటిలో చేపల్ని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయి. ఇవి మామూలుగా బూడిద రంగులో ఉంటాయి. వీపు భాగం మాత్రం నల్లగా ఉంటుంది. డాల్ఫిన్లు చలాకీతనానికి పేరొందినవి. ఇవి నీటి నుంచి ఉపరితలంలోని గాల్లోకి గెంతుతూ చూపరులకు ఆహ్లాదం కల్గిస్తాయి. సముద్రంలో నావల వెంటే ఈదుతుండటం వాటికి సరదా. ఆవిధంగా అవి తమ శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకుంటాయని శాస్త్రవేత్తల భావన. ఇవి ఒంటరిగా ఉండకుండా ఐదు నుంచి వందల సంఖ్యలో గుంపులుగా ఉంటాయి.



జీవశాస్త్రజ్ఞుల పరిశోధన ద్వారా డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు అవి నీటిలో ఒక వృత్తాకార మార్గంలో ఈదుతూ ఉంటాయి. అవి నిద్రించేటప్పుడు ఒక సమయంలో వాటి మెదడులోని సగభాగం మాత్రం నిద్రావస్థలోకి జారుకుంటుంది. మిగతా సగం మేల్కొని ఉంటుంది. అందువల్ల మందలోని ఒక్కో డాల్ఫిన్ ఆ మంద నుంచి విడిపోకుండా వాటితో కలిసే ఉండటానికి వీలవుతుంది. డాల్ఫిన్లు మేలుకొని ఉన్నప్పుడు ఈలల ద్వారా సంకేతాలు పంపుకుంటాయి. తద్వారా అవి ఒక దాని ఉనికిని మరోటి సులభంగా కనిపెట్టగలవు. కానీ అవి నిద్రలో ఉన్నప్పుడు అలా శబ్దాలు చేస్తే శత్రువులను ఆ ధ్వనులు ఆకర్షిస్తాయి. అందువల్ల వాటి ప్రాణాలకే ప్రమాదం. అందుకే డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు ఒంటరిగా ఉండకుండా గుంపులుగా ఏర్పడి వృత్తాకార మార్గంలో నిశ్శబ్దంగా తిరుగుతూ ఉంటాయి.

- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్

కార్పొరేట్ శక్తుల చేతిలో మోదీ పాలన

సీపీఐ(ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి పి.టాన్యా

ఒంగోలు కర్నూల్‌రోడ్డు, న్యూస్‌టుడే: దేశంలోని సహజ వనరులను దోచుకోవడానికి కార్పొరేట్ శక్తులకు అవకాశం కల్పిస్తూ నరేంద్రమోదీ మూడేళ్ల పాలన సాగిందని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి పి.టాన్యా విమర్శించారు. సోమవారం సాయంత్రం స్థానిక మాదాల నారాయణస్వామి భవన్‌లో 'మోదీ మూడేళ్ల పాలన- ప్రజలకు ఒరిగిందేమిటి' అన్న అంశంపై జరిగిన సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. మోదీ అధికారంలోకి వచ్చాక దేశంలో మతోన్మాదం పెరిగిపోయిందని ఆరోపించారు. దేశంలో జరుగుతున్న పాసిస్టు దోరణికి వ్యతిరేకంగా బలమైన ప్రజా ఉద్యమం ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఓ వైపు విదేశీ పెట్టుబడులకు ఎర్ర తివాచీ పరుస్తున్న మోదీ ప్రభుత్వం- మరోవైపు కార్మిక హక్కులను కాలరాస్తోందని తీవ్రంగా దుయ్యబట్టారు. సదస్సులో న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, అరుణోదయ అంజయ్య, పీడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి బి.పద్మ, వై.వి. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. సదస్సుకు కె.నాంచార్లు అధ్యక్షత వహించారు.



ప్రసంగిస్తున్న పి.టాన్యా

కొందరికి క్రాంతి... మరికొందరికి దిగ్భ్రాంతి

(మొదటిపేజీ తరువాయి)

తెదేపా తరపున ఈ తరహాలో రూ.18 లక్షల వరకూ కాసినట్లు ప్రచారం. వైకాపా తరపున కాసిన వారు మాత్రం రూపాయికి... రూ.1.70 పైసలు చెల్లించుకున్నారు. దర్శిలో రూ.60 లక్షలకు పైగా ఇదే తరహాలో నడిచింది. అయితే ఇక్కడ అధిక శాతం మంది ఒకటికి రెండు రెట్లు తెదేపా వారికి ఇచ్చే విధంగా ఒప్పందం జరిగింది. పదహారో రౌండ్ ఓట్ల లెక్కింపు పూర్తయ్యేటప్పటికి పందెంలో గెలుచుకున్న వారు మధ్యవర్తుల దగ్గర నుంచి డబ్బు తీసేసుకున్నారు. సంబరాల్లో మునిగి తేలారు. వైకాపా వైపు కాసిన వారు దిమ్మెరపోయారు. కొంత మంది ఆర్థికంగా కోలుకోలేని పరిస్థితి కనిపించడం లేదు. ప్రకాశం జిల్లాకు చెందిన ముగ్గురు నాయకులు ఆధిక్యంపై పందాలు కాసి దాదాపు రూ.12 కోట్లు కోల్పోయినట్లు విశ్వసనీయ సమాచారం. నెల్లూరు జిల్లాకు చెందిన ఇద్దరు ముఖ్య నేతలు ఇదే తరహాలో రూ.20 కోట్ల వరకూ పోగొట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ మొత్తం గుంటూరు, కృష్ణా జిల్లాలకు చెందిన తెదేపా ముఖ్య నాయకులు దక్కించుకున్నట్లు వినిపిస్తోంది. చాలామంది సామాన్యులు, రైతు కుటుంబాలకు చెందిన వారు, నాయకుల వెంట తిరిగే చిన్న కార్యకర్తలు కూడా ఈ పందాల్లో చిక్కుకున్నారు. కొందరు గెలిస్తే... మరెందరో ఓడి లబోదిబో మంటున్నారు.

ఒంగోలుకు చెందిన నలుగురు వ్యక్తులు తలో యాభైవేలు వేసుకుని రెండు లక్షల రూపాయలు తెదేపా తరపున పందెం కాశారు. ఇరవైవేల ఆధిక్యం వస్తుందని వారి పందెం. ఇందుకు ప్రతిగా వైకాపా వారు అయిదు రెట్లు అధిక మొత్తం ఇచ్చే విధంగా ఒప్పందం. ఫలితం తేలిన గంటకే కారులో వచ్చి ఆ నలుగురు వ్యక్తులు పది లక్షల రూపాయలు తీసుకుపోయినట్లు విశ్వసనీయ సమాచారం.

దర్శి నియోజకవర్గానికి చెందిన ఓ వ్యక్తి తెదేపాకు పదివేలకు మించి ఆధిక్యం రాదంటూ గుంటూరు సమీపంలో రూ. 90 లక్షల విలువ చేసే తన భూమిని పందెంగా పెట్టి ఓడిపోయాడు.

తెదేపాకు చెందిన ముఖ్య నాయకులు ముగ్గురు రూ. 12 కోట్ల వరకూ పందెం రూపంలో గెలుచుకుంటే వైకాపాకు చెందిన నలుగురు నాయకులు రూ.25 కోట్లకు పైగా పోగొట్టుకున్నట్లు తెలుస్తోంది.

పాఠశాలల్లో ఇక 'మంత్ర'

(మొదటి పేజీ తరువాయి)

హాజరును తొలిదశలో ప్రవేశపెట్టారు. కొన్నిచోట్ల నెట్‌వర్క్ సరిగా రాక పరికరాలు పని చేయడం లేదు. ఇకపై ఎక్కడ ఎక్కడ ఏ నెట్‌వర్క్ పని చేస్తుందో... ఆ నెట్ వర్క్ సిమ్‌కార్డులనే ఇవ్వాలని నిర్ణయించారు. సెప్టెంబరు 1 నుంచి ఎలాంటి సాంకేతిక సమస్యలు లేకుండా బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. పని చేయని పరికరాలను కూడా మార్చేస్తారు. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలు జరిగినందున.. మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయుల డేటానూ అప్‌లోడ్ చేస్తారు. శిక్షణకు హాజరయ్యే ప్రధానోపాధ్యాయులు... వారి వద్ద ఉన్న బయోమెట్రిక్ పరికరాలను ఛార్జింగ్ పెట్టుకుని, వాటిని వెంట తీసుకురావాలని కోరారు.

అవినీతి పుట్ట రిమ్స్

(మొదటి పేజీ తరువాయి)

ప్రయివేటు ఆస్పత్రులకు పంపుతున్నారనే అభియోగాలున్నాయి. ప్రయివేటు వైద్యులతో ఉన్న ఒప్పందాలతో ఈ విధమైన అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం నుంచి పోస్టుల నియామకానికి అనుమతి తీసుకోకుండానే కలెక్టర్ నుంచి అనుమతి తీసుకొని పోస్టులు భర్తీ చేస్తే తరువాత వేతనాలు ఎలా ఇస్తారని విచారణకు వచ్చిన డీఎంఈ సుబ్బారావు ప్రశ్నించినట్లు సమాచారం. రిమ్స్ అభివృద్ధి కమిటీ ఉన్నప్పటికీ ఏ విషయంలోనూ కమిటీని సంప్రదించకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంపై కమిటీ సభ్యులు గుర్రుగా ఉన్నారు. వారు కూడా ఉన్నతాధికారులకు ఇక్కడ జరుగుతున్న అక్రమాలపై వివరించారు.

ఒప్పంద నియామకాలపై విచారణ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: రిమ్స్‌లో ఇటీవల ఎన్టీఆర్ వైద్యసేవతో పాటు ఇతర విభాగంలో రెండు ఒప్పంద పోస్టుల నియామకంలో అవినీతి జరిగిందని, అభ్యర్థుల నుంచి డబ్బులు వసూలు చేశారని అందిన ఫిర్యాదుపై సోమవారం వైద్యవిద్య డైరెక్టర్(నోడల్) డాక్టర్ ఎన్.సుబ్బారావు సోమవారం విచారణ జరిపారు. ఆయన రిమ్స్‌కు చేరుకొని ముందుగా ఆసుపత్రిని పరిశీలించారు. డైరెక్టర్ డాక్టర్ వల్లీశ్వరి, ఆర్ఎంవోలు సుబ్బారావు, కేసీటీ నాయక్, సూపరింటెండెంట్ రాజేశ్వరరావు, ఏడీ సృజనలతో సమావేశమయ్యారు. రిమ్స్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ కామినేని సీతారామయ్య డీఎంఈతో మాట్లాడారు. డైరెక్టర్ అనుసరిస్తున్న వైఖరిపై చర్చినట్లు సమాచారం. ఇటీవల రిమ్స్‌లో తలసేమియా వార్డు ప్రారంభం కార్యక్రమం గురించి కమిటీకి సమాచారం లేదని డైరెక్టర్‌కు తెలిపారు. ఈ అభియోగాల నేపథ్యంలో త్వరలో కొత్త డైరెక్టర్‌ను నియమించే అవకాశం ఉందని రిమ్స్ వర్గాలు భావిస్తున్నాయి.



ఆసుపత్రి అధికారులతో డీఎంఈ సుబ్బారావు సమావేశం

గల్లాపెట్టె ఖాళీ

(మొదటిపేజీ తరువాయి)

స్థాయిలో తెలిసే పరిస్థితి లేదు. జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత వ్యాపార లావాదేవీలు మందగించాయి. మధ్యతరగతి కుటుంబాల్లోనూ 30 శాతానికి పైగా కొనుగోలు శక్తి తగ్గింది. దీని ప్రభావం జమల పద్దులపై ప్రతిబింబిస్తోంది.

అత్యవసరాలకూ కటకట

జిల్లాలో కేంద్ర ఖజానా కార్యాలయంతోపాటు అద్దంకి, చీరాల, కంభం, దర్శి, గిద్దలూరు, కందుకూరు, కనిగిరి, మార్కాపురం, మార్టూరు, ఒంగోలు, పొదిలి, యర్రగొండపాలెం ఉప ఖజానా కార్యాలయాలున్నాయి. సోమవారం కేంద్ర ఖజానా కార్యాలయానికి 400 బిల్లులు వచ్చాయి. జిల్లాలోని అన్ని ఉప ఖజానా కార్యాలయాలకు కలిపి సుమారు 4,500 బిల్లుల వరకు వచ్చాయి. చెల్లింపులకు సంబంధించి జిల్లా స్థాయిలో ఎలాంటి సమాచారం ఇవ్వటం లేదు. ఆన్‌లైన్ లావాదేవీలన్నీ రాష్ట్రస్థాయి నుంచే నిర్వహిస్తున్నారు. అన్ని రకాల బిల్లుల చెల్లింపులను నిలిపివేశారు. ప్రధానమైన మధ్యాహ్న భోజన పథకం బిల్లులదీ అదే పరిస్థితి. బడి పిల్లలకు భోజనం ఇబ్బంది రాకుండా చూడడానికి జిల్లా అధికారులు నానా తంటాలు పడుతున్నారు. అభివృద్ధి పనులకు సంబంధించిన చెక్కులు, విద్యార్థుల ఉపకార వేతనాలు, జీపీఎఫ్ బిల్లులు, బడ్జెట్ బిల్లులు, ఉద్యోగుల సప్లిమెంటరీ బిల్లుల వంటివన్నీ నిలిచిపోయాయి.

ఇంజినీరింగ్ శాఖల్లో నిలిచిన చెల్లింపులు

జిల్లాలోని ఇంజినీరింగ్ శాఖల్లో బిల్లులను తయారు చేసుకొని చెల్లింపుల కోసం నిరీక్షిస్తున్నారు. జలవనరుల శాఖ, పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, ఇతర ఇంజినీరింగ్ శాఖల్లో చేసిన పనులకు చెల్లింపులు నిలిచిపోయాయి. రమారమి అన్ని విభాగాల నుంచి రూ. 150 కోట్ల వరకు చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయి. గుత్తేదారులు పెట్టుబడులు పెట్టి నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఖాతాలు- చెల్లింపుల శాఖ పరిధిలో బిల్లులు తయారై... చెల్లింపుల కోసం పెండింగ్‌లో ఉన్న వాటిలో కొన్ని బిల్లులకు మాత్రమే అనుమతి లభించింది. ఎక్కువ భాగం పెండింగ్‌లో ఉన్నాయి. వివిధ ఇంజినీరింగ్ శాఖల్లో రమారమి రూ.900 కోట్లకు పనులు జరిగాయి. వాటికి సంబంధించిన బిల్లులను తయారు చేసి పెట్టాల్సి ఉంది. నీరు- ప్రగతి పనుల కింద చెల్లింపులు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఉపాధి హామీ అనుసంధానంతో జరుగుతున్న పనులకు చెల్లింపులు నిలిచిపోయాయి. ఉపాధి హామీ కూలీలకు వేతనాల చెల్లింపులు కూడా నెమ్మదిగా ఉన్నాయి. నిబంధనల మేరకు చెల్లింపులు జరగటం లేదు. కొన్ని గ్రామాల్లో నెల రోజులకుపైగా చెల్లింపులు నిలిచిపోతున్నాయి. మంగమూరు తదితర గ్రామాల నుంచి బిల్లుల చెల్లింపు పెండింగ్‌లో ఉందని ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు మాత్రం చెల్లింపుల్లో ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఉద్యోగుల వేతనాల కింద నెలకు రూ.280 కోట్ల వరకు చెల్లింపులు జరుగుతున్నాయి. పెన్షన్ చెల్లింపులకు నిధులు లేక ఆర్‌బీఐ డిపాజిట్ నుంచి అత్యవసరం కింద నిధులను వాడుకున్నారు. ఒంగోలు ఉప ఖజానా కార్యాలయ పరిధిలోనే అత్యధిక భాగం పెన్షనర్లు ఉన్నారు. దీని పరిధిలో రూ.90,83,31,300 జులై నెలకు జమలుంటే.. రూ. 21,23,65,626 చెల్లింపులను అనుమతించారు. పెన్షనర్లకు రూ. 69,59,65,674 చెల్లింపులు చేశారు.

ఖర్చులు కూడా అదుపులో...

ఆర్థిక లోటు కారణంగా ఖర్చులను కూడా అదుపు చేస్తున్నారు. జులై నెలకు జిల్లాలోని ఆబ్కారీ, అటవీ, వాణిజ్యపన్నులు, రవాణా, గనులు, ఇతర ఆదాయ శాఖల నుంచి రూ.179,34,32,408 జమ రాగా, అదే నెలలో రూ. 402,84,69,888 చెల్లింపు చేశారు. ఆర్‌బీఐ డిపాజిట్ నుంచి రూ.293,10,03,154 తీసుకున్నారు. రాబడి కన్నా ఖర్చు అధికంగా ఉంది. దీంతో ఇతర విభాగాల్లోని చెల్లింపులను నిలిపివేశారు. ఖజానా శాఖకు త్రైమాసికాలకు రావాల్సిన నిధులు కూడా సక్రమంగా రావటం లేదు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బడ్జెట్ పూర్తిస్థాయిలో రావటం లేదు. జమల ఆధారంగానే ఖర్చును అనుమతించే పరిస్థితి నెలకొంది.

పాల ముంచునా? నీట ముంచునా?

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాలో రైతులకు, పార్టీ శ్రేయోభిలాషులకు స్పష్టత ఇచ్చినట్లు ఉంటుందనేది వారి ఆలోచన. ప్రస్తుతానికి డైరెక్టర్లలోనే ముగ్గురు డెయిరీ కార్యకలాపాలపై శ్రద్ధ పెట్టారు. ఆర్థిక వ్యవహారాలపై పాలకవర్గం చెబుతున్న విషయాల్లో అవాస్తవాలుంటున్నాయి... అదే సమయంలో డెయిరీపై జరుగుతున్న ప్రచారంలోనూ అతిశయోక్తులు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎటూ తేల్చుకోలేని స్థితిలో జిల్లాలోని కీలక నాయకులు ఉన్నారు. అందుకే విచారణ జరిపించి వాస్తవాలు తెలుసుకోవాలనేది ప్రణాళిక.

కొత్త ఎండీ రాకతో కొంత మార్పు...!

డెయిరీకి ఎండీగా శివరామయ్య మొన్నటి వరకు బాధ్యతల్లో ఉన్నారు. నాలుగేళ్ల కిందటే ఆయన పదవీ విరమణ చేసినా ఇన్నాళ్లు కొనసాగించారు. ఇటీవల డెయిరీ వివాదాల్లో చిక్కుకోవడం, ఆరోపణలు తీవ్రం కావడంతో ఇక తను ఇమడలేనని ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆయన రాజీనామా ఇచ్చారు. కానీ దీన్ని ఆమోదించలేదు. కానీ ఈ నెల 24న పాల ప్యాకెట్లలో నీళ్లు రావడంతో చాలా ప్యాకెట్లు తిరిగి వచ్చేశాయి. ఆ సమయంలో హైదరాబాద్‌లో ఉన్న ఛైర్మన్ వెంటనే డెయిరీకి వచ్చి జరిగింది తెలుసుకున్నారు. ఈ విషయంలో పాలకవర్గం, ఉద్యోగుల మధ్య కొంత వాదన జరిగింది. ఈ నేపథ్యంలోనే ఎండీ గతంలో అందించిన రాజీనామా లేఖను ఆమోదించి, ఆయన స్థానంలో కొత్త ఎండీగా విశ్రాంత పశువైద్యుడు ప్రసాదరావును నియమించారు. అంతకు ముందే ప్రసాదరావు కొన్ని రోజులుగా తెరవెనుక వ్యవహారాలు నడిపించారు. తన పరిచయాల ద్వారా డెయిరీ పరిస్థితిలో మార్పులు వచ్చేలా ప్రయత్నాలు మొదలుపెట్టారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన, ఛైర్మన్ శ్రీనివాసరావు కలిసి వివిధ సొసైటీల అధ్యక్షులతో మాట్లాడి పాల సేకరణ పెరిగేలా చూశారు. డెయిరీ కొంతమేరకైనా గట్టెక్కాలంటే రోజుకు కనీసం 40 వేల లీటర్లు రావాలని అందుకు ప్రయత్నించాలని నిర్ణయించుకున్నారు. దీంతో ప్రస్తుతం రోజుకు సగటున 15 వేల లీటర్లు వస్తున్నాయి. నవంబరు నాటికి నిత్యం 60 వేల లీటర్లకు సేకరణ పెంచి డెయిరీని కొంతమేరకు గాడిలో పెట్టుకోవాలని ప్రణాళిక సిద్ధం చేశారు.

వాస్తు కోసం చండీయాగం...!

డెయిరీ గడ్డు పరిస్థితి నుంచి బయటపడేందుకు పాలక వర్గం మూడు రోజులుగా చండీయాగం నిర్వహించడం కొసమెరుపు. శనివారం మొదలైన యాగం సోమవారం వరకు కొనసాగింది. ప్రసిద్ధి చెందిన వేద పండితుల సమక్షంలో వాస్తు దోష నివారణ హోమం, లక్ష్మీగణపతి హోమం, శాంతి హోమంతో పాటు చండీయాగాన్ని నిర్వహించారు. ఛైర్మన్ చల్లా శ్రీనివాసరావు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని దీన్ని పర్యవేక్షించారు. ముగింపు రోజైన సోమవారం అన్నసమారాధన చేశారు. దీనికి పలువురు ఎమ్మెల్యేలను ఆహ్వానించినా ఎవరూ హాజరు కాలేదు.

డిగ్రీ పరీక్షల షెడ్యూలు విడుదల

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలలకు డిగ్రీ పరీక్షల షెడ్యూలును సోమవారం విడుదల చేశారు. డిగ్రీ మొదటి, రెండు, మూడో సంవత్సరాల పరీక్షలు అక్టోబరు నాలుగో తేదీ నుంచి ప్రారంభమవుతాయి. మొదటి, మూడో, అయిదో సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి సెప్టెంబరు అయిదో తేదీలోగా రుసుం చెల్లించాల్సి ఉంది. అపరాధ రుసుం లేకుండా 12వ తేదీలోగా చెల్లించే అవకాశం కల్పించారు. రోజు మార్చి రోజు అక్టోబరు 27వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించేలా షెడ్యూలు ఖరారు చేశారు.

నెక్ కోడిగ్రుడ్డ ధరలు

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59 పై॥
నెక్ విజయవాడ ఆఫీసు. ఫోన్: 0866-6582559

చికెన్ ధరలు



కోళ్ల ఫారం ధర

బ్రాయిలర్ (వెన్‌కాబ్) (కిలో 1కి రూ.లలో)

హైదరాబాద్-84, కర్నూలు-84, విజయవాడ-88, తూర్పు, పశ్చిమ గోదావరి-88, చిత్తూరు-90, నెల్లూరు - 90, విశాఖపట్నం - 81, గుంటూరు -88, ఒంగోలు - 90.

Junior Inter STUDY PLAN

Physics

Every student who wants to study Physics seriously, must collect and revise frequently all the basic formulae with detailed description along with related units from all the chapters (Follow the prescribed text book for this task.) Don't forget that text book reading is mandatory. Keenly go through every paragraph of each chapter/ subtopic.

ప్రతిభ

To get a glamourous score...

How to avoid Physics-O-Phobia?

Physics cannot exist without the continuous and compulsory support of Mathematics. Mathematics is the back bone of Physics. A student who wants to get a glamourous score (especially in competitive exams like IIT-JEE, NEET, AIIMS, JIPMER, EAMCET etc.,) in Physics, must have thorough working knowledge of school level Mathematics. The algebra, the trigonometry, the geometry and elementary ideas from calculus are much needed. Have good grip over the mathematical formulae from the above said topics to avoid, physics-O-Phobia. Finally remember "Mathematics is the Language of Physics."

- ✪ Go through solved examples, Summary and points to ponder (given at the end of each chapter.)
- ✪ For answering objective questions in Physics successfully and rapidly in various competitive exams, every student must have sound knowledge in following areas: Angles, directions, conversion of units, ratios (percentage of changes) and hand rules (Right hand rule & left hand rule). Derivatives & integrals.
- ✪ Work seriously on various graphs related to the chapters (Chapters 3, 5, 8, 10, 12, 13 & 14 from Text book).
- ✪ Concentrate on Universal Formulae like,

i) $F_{net} = ma$ ii) $C_p - C_v = R$ iii) $\Delta U = n.C_v.\Delta T$

iv) $PV = nTR$ v) $\frac{C_p}{C_v} = r$ vi) $\Delta Q = \Delta U + \Delta W$

- ✪ For fast calculations while answering objective questions it is worth remembering various physical constants in a easy way.

Ex: 1) $G = 6.67 \times 10^{-11}\ Nm^2\ Kg^{-2}$

2) $R = \frac{25}{3}\ J\ mol^{-1}\ k^{-1} = 2\ Cal\ mol^{-1}\ k^{-1}$

3) Wien's Constant, $b = 2.9 \times 10^{-3}$ m.k

4) Stefan's Constant

$\sigma = 5.67 \times 10^{-8}\ Wm^{-2}\ K^{-4}$

- ★ Every student who wants useful result in competitive exams must concentrate more on the following chapters:

1. Motion in a straight line (Chapter 3)
2. Motion in a plane (Chapter 4)
3. Laws of motion (Chapter 5)
4. Work, Energy and power (Chapter 6)

Core chapters in Physics (1–4)

5. System of particles and Rotational motion (Chapter 7)
6. Oscillations (Chapter 8)
7. Thermodynamics (Chapter 13)

- ★ One must have good grip on vectors (Addition, Resolution, Scalar multiplication with a vector, Dot Product & cross product).

First year chapters linked with Second year chapters

- Oscillations (Linked with Waves, Wave optics & Electromagnetic Waves of Second Year).
- Motion in straight line, Motion in a plane, Work Energy & Power are core chapters which are connected to second year topics like motion of charged particle through electric, magnetic fields & their combined fields.
- ■ Thermodynamics, Thermal expansion of Gases & kinetic theory are chemistry overlapped chapters (one shot two birds!!)

Some useful tips for competitive exams:

- Don't neglect the chapter like physical World, units & Measurements, Kinetic Theory.



- ★ From the chapter "Physical World," questions on fundamental forces of nature, contribution of Indian Scientists (Sir C.V.Raman, S.Chandra Sekhar, J.C.Bose, S.N.Saha, S.N.Bose, H.J.Bhabha) are expected.

Ex. 1. The correct ascending order of fundamental forces of nature is - (To answer this remember GWESi: Gravitational Force, Weak nuclear Force, Electromagnetic Force & Strong Nuclear Force is increasing order).

2. The discovery of C.V.Raman is "in the field of inelastic scattering of light by molecules of a medium (Raman effect)."

- ★ Concentrate on link between technology & Physics (Table 1.2 in page No. 7 of I Year Text Book July, 2017 edition).

3. Relative strengths of fundamental forces of nature is 10^{-39}, 10^{-13}, 10^{-2}, 10^0 (ascending order).

4. Conservation laws are applicable for physical quantities which are scalars as well as vectors.

- ★ Practice the numerical problems involving most important Laws of conservation of mass, moles, energy, linear momentum, angular momentum, electric charge.
- ★ Plane angle $(\theta) = \frac{\text{arc length}}{\text{radius}}$
- ★ Solid angle $(\Omega) = \frac{\text{intercepted area by a curved surface}}{(\text{radius})^2}$

Ex: The solid angle subtended by the curved surface of a hemi-sphere at the centre of its circular cross-section is

$$\frac{\frac{1}{2}\times 4\Pi r^2}{r^2} = 2\ \Pi \text{ Steradian.}$$


- ★ Concentrate on accuracy & precision (Both are NOT related to each other. Be Careful!!)
- ★ In calculating the errors in series combination of two springs, use the formula

$$\frac{1}{K} = \frac{1}{K_1} + \frac{1}{K_2} \Rightarrow \frac{\Delta K}{K^2} = \frac{\Delta K_1}{K_1^2} + \frac{\Delta K_2}{K_2^2}$$


(obtained by differentiation).

(This method can be extended to two capacitors in series, two resistors in parallel, two thin lenses in contact which are covered in second year chapters).

- ★ For all uniform motions i.e., with uniform speed or uniform velocity, use the formula S = tv.
- ★ For an object which is speeding up,



- ★ For an object which is slowing down



- ★ When a body starts from rest and moves with uniform acceleration, it will always speed up in the direction of acceleration and its path will be a straight line.
- ★ In the formulae such as

$S = Vt + \frac{1}{2}at^2$, 'S' is NOT distance travelled but it is displacement suffered by the body. Misunderstanding of this is a source of many possible mistakes.

- ★ Falling is easier than rising. This makes many vertically projected up body problems easy.
- ★ When a body moves along a straight line with uniform acceleration (a), the difference between the displacements during successive seconds will always have a magnitude 'a'.
- ★ If two objects 'A' & 'B' with an initial separation 'D', moving in mutual perpendicular directions with velocities V_A & V_B respectively then

1) if 'A' moves towards 'B', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_B}{\sqrt{V_A^2 + V_B^2}}$$

2) if 'B' moves towards 'A', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_A}{\sqrt{V_A^2 + V_B^2}}$$


- ★ In non-uniform circular motion, rate of change of speed gives the tangential acceleration $\left(a_t = \frac{dv}{dt}\right)$ and rate of change of velocity gives the total acceleration which is the vector sum of the tangential and normal accelerations.
- ★ To remember which is a conservative force & which field is a conservative field use the memory links:

1) GEMS are conservative forces (Gravitational Force, Electric Force, Magnetic Force & Spring Force are conservative forces).

2) GEM is conservative field (Gravitational Field, Electric Field & Magnetic Field are Conservative Fields).

3) GEM forces are field forces (forces which require no physical contact)

- ★ Other forces between collection of atoms or molecules where physical contact is necessary are friction, normal force, tension, compression, buoyancy force & viscous force.
- ★ Non-conservative forces are friction, air resistance & viscous drag.
- ★ Tension is a force exerted by a string or rope or wire on a body that is tied to its end. Observe the diagram and notice that tension always pulls a body and never pushes.



- ★ Condition of equilibrium (both static & dynamic), $\Sigma F = 0$.
- ★ If an object is on the verge of option (i.e. about to move) maximum force of friction is involved & use $f_{max} = \mu_S.N$, remember normal contact Force 'N' need NOT be equal to weight of object.
- ★ When a block is on a rough horizontal surface and we apply a horizontal force on it to move pulling and pushing need the same force.

Expected Chapter wise Weightage for I.P.E (2017-18)

Name of the Chapter	VSAQ (2 Marks each)	SAQ (4 Marks each)	LAQ (8 Marks each)
1. Physical World	1	-	-
2. Units and Measurements	1	-	-
3. Motion in a straight line	1 (or)	1	-
4. Motion in a plane	1	1	-
5. Laws of Motion	1	1	-
6. Work Energy & Power	1 (or)	1	1
7. System of particles and Rotational Motion	1	1	-
8. Oscillations	-	-	1
9. Gravitation	1 (or)	1	-
10. Mechanical Properties of Solids	1 (or)	1	-
11. Mechanical properties of Fluids	1 (or)	1	-
12. Thermal properties of Matter	1	1	-
13. Thermodynamics	1 (or)	1	1
14. Kinetic Theory	1	-	-

Note: I.P.E paper contains '3' sections (A, B & C)

- ☛ Section-A contains Total '10' Questions (S.No. 1 to 10). All the '10' Questions should be answered. For each correct explanation 2 marks. $(10 \times 2 = 20$ marks)
- ☛ Section-B contains Total '8' Questions (S.No. 11 to 18). Any six questions should be answered. For each correct explanation '4' marks. $(6 \times 4 = 24$ marks)
- ☛ Section-C contains Total '3' Questions (S.No. 19 to 21). Any two Questions should be answered. For each correct explanation '8' marks. $(8 \times 2 = 16$ marks)



Writer:
G.V. Chandra Sekhar
Subject Expert

ప్రతిభ

BANK EXAMS
English

In many competitive examinations especially Bank Examinations these days as you know, English is one of the subjects in which your knowledge is tested. In fact your proficiency in English comes handy and plays a decisive role not only in the written exam but also in the interview and in your job and career later. Therefore it is imperative on your part to have a good working knowledge of English.

English plays a decisive role in..

Generally in these exams questions are set to test a candidate's ***four*** language skills namely *Reading, Writing, Listening and Speaking*. While in the written exam his /her reading and writing skills are put to test, in the interview his/her listening and speaking skills are tested. Acquiring some sound knowledge in these skills needs a prolonged and well planned practice. Again in the *Preliminary* exam, 30 questions in English language are to be answered in 15 - 20 minutes. Candidates need to have *speed* and *accuracy here* and a thorough *practical knowledge* of aspects like grammar and vocabulary immensely helps them. That "How to acquire these four skills and practical knowledge in them" may be a big question before you. In fact this is the problem of most of the candidates who appear for bank and other competitive exams.

★ According to one survey only 10 percent of Indians today can understand what is said and written in English and just two percent of us are really proficient in this language! Among us again there are many great writers than great speakers in English.

★ There are two ways in which you can acquire skills to use English effectively. First of all, pick up the habit of reading English newspapers and magazines daily. This helps you understand grammar, usage and vocabulary, besides improving your levels of general awareness. Listening to people who speak in English and watching English programmes on T V will also help you understand better the nuances in listening and speaking skills. Secondly, learn English grammar and other aspects in an orderly and systematic way. One popular method is first of all to have a thorough knowledge of *Parts of Speech*. This is essential as it makes learning about other things like the use of *Articles, Tenses, Voice and Transformation Sentences easier*.

Parts Of Speech

Parts of Speech are nothing but different kinds of words in English. There are about *one million words* in the language today and all these words, depending on the roles they play in a sentence, can be divided into eight groups. They are *Nouns, Pronouns, Verbs, Adverbs, Adjectives, Prepositions, Conjunctions, and Interjections*. Let us talk about Nouns in a nutshell.

Nouns

What is a Noun? The word Noun is from the Latin word,"Nomen" meaning 'Name'. So a noun is a 'word used for the name of a person, place and a thing'. Here 'Thing' means visible items like gold, silver, and wood, and invisible items like, anger, hunger, love, and wisdom. In the following examples:

1) **Balu** is a great **singer.**
2) **Bengaluru** is a beautiful **city**.

Here Balu, singer, Bengaluru and city are nouns. Since there are many thousands of nouns, experts have divided them into Five groups and they have some striking and distinctive features.

Kinds of Nouns

1) Proper Nouns
2) Common Nouns
3) Collective Nouns
4) Abstract Nouns
5) Material Nouns



Proper Nouns

It is a noun used for the name of a particular person, place, or a thing. In the above examples both Balu and Bengaluru are proper nouns.

Features:

1) They usually begin with a capital letter. For example Modi, Prasad, London, Mumbai.
2) We do not generally use Articles with them (Except in some special cases).

Common Nouns:

It is a noun used in general or commonly. We can use them to anybody without any restrictions. For example in place of Balu, we can say 'Suneetha is a singer or Geethamadhuri is a singer' Therefore they are called Common Nouns.

Features:

1) Most of Them have both singular and plural forms. For example, boy - boys, book - books, teacher - teachers.
2) We as a rule use Articles with them (except in some special cases).

Collective Nouns

It is a noun used for a group of persons and a collection of things. For example in the sentence 'The class is studying grammar', the word "class" stands for a group of students.

Features:

1) Most of them have both singular and plural forms. For example team - teams, army - armies, pack - packs, family - families.
2) We use Articles with them (except in some special cases).

Abstract Nouns

These are nouns used for our ideas, thoughts, feelings and stages in our life. For example Anger, Hunger, Love, and Knowledge, Childhood, Motherhood, English and Physics. are Abstract nouns. As these nouns stand for 'Shapeless' or 'Formless' things, we call them "Abstract Nouns". As the word Motherhood is 'drawn' from the common noun, Mother, and the word Childhood is 'taken' from the common noun Child, they are called "Abstract" Nouns.

Features:

1) Most of them have only one form. (in journalism some use words like 'deaths', 'moneys', 'hungers').
2) We do not usually use Articles with them (except in some special cases when talking about a particular situation like 'The health of the CM is improving').

Send your feedback to
pratibhadesk@eenadu.net

Material Nouns

Nouns used for the names of materials are Material Nouns. Gold, Silver, Iron, Copper, and Sugar. Since these materials have a shape and form, we can call them "Concrete Nouns".

Features:

1) Most of them have only one form.
2) We do not use Articles with them (except in some special cases like in comparisons - 'The Iron of India is superior to the Iron of Japan')

★ **Note:** For some grammarians, Nouns are of just two kinds - Concrete Nouns and Abstract Nouns. They put Proper Nouns, Common Nouns, Collective Nouns, and Material Nouns under the 'Concrete Nouns' category.

In many Competitive exams questions on Nouns often appear. Here are a few examples:

1. Mohan (1)/ always gives me (2)/ some good (3)/ advices (4)/. No error (5).
(Answer 4 as Advice has no plural form)

2. This (1)/ chair (2)/ is made (3)/ of the Iron (4)/ No error (5).
(Answer 4 as no Article is used before a material noun when used in a general sense).

3. My son (1)/ has learnt (2)/ alphabets (3)/ very easily (4)/ No error (5).
(Answer 3 as 'alphabet' is used in singular to mean 'English letters')

Countable Nouns

Nouns which have both singular and plural forms are Countable Nouns. Most of our Common Nouns and Collective Nouns are Countable Nouns.

Uncountable Nouns

Nouns which cannot be counted as 1, 2, 3, are Uncountable Nouns. Most of our Abstract Nouns, and Material Nouns come under this group.

Some Special Points

1) Some nouns are always plural: Trousers, shorts, ashes, tidings, riches, alms, proceeds, spectacles, scales, annals, stairs, customs, and wages. They usually take a plural verb except words like 'wages'- "The wages of sin is death" (The Bible). It also takes a plural verb some times like in the sentence,'Their wages are paid in full'.
2) Some Nouns are always Singular: information, luggage, money, fun, health, luck, staff, poetry, paper, stationery, harm, rubbish, pollution, leisure, conduct.
3) Some Nouns are Plural in form but Singular in meaning: innings, civics, linguistics, news, gallows. and subjects like physics, economics, mathematics.
4) Some Nouns are Singular in form but Plural in meaning: police, infantry, alphabet, cattle, poultry, peasantry, clergy.
5) Some Nouns have only one form but we can use them both as Singular and Plural: head quarters, deer, sheep, means, species, yolk.

A thorough knowledge of nouns helps you a lot in many ways and especially it helps you understand other Parts of Speech easily. And using just nouns, you can write powerful, and excellent sentences. Here are some such sentences:

✪ "I have nothing to offer but blood, toil, tears, and sweat"
- Winston Churchill

✪ "Friends, Romans, countrymen, lend me your ears; I come to bury Caesar, not to praise him"
- Shakespeare

✪ "The only thing we have to fear is fear itself"
- Shakespeare

✪ "Surely goodness and mercy shall follow me all the days of my life"
- The Bible

✪ "When beggars die there are no comets seen; The heavens themselves blaze forth the death of princes"
- Shakespeare



Writer:
M.Somasekhar Prasad
Senior Faculty
RACE Institute

ఉద్యోగాలు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

★ ఖాళీలు: 66

★ టెక్నికల్ సూపరింటెండెంట్ - 3. అర్హత: హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వర్క్ షాప్ సూపరింటెండెంట్ - 1. అర్హత: మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ.

★ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) - 1. అర్హత: టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం అవసరం.

★ వయసు: 30 సంవత్సరాలకు మించకూడదు.

★ మెడికల్ అటెండెంట్ - 34. అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ లేడీ మెడికల్ అటెండెంట్ - 15. అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హతతోపాటు కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 2.

★ జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 9. పదోతరగతితోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో ఐటీఐ అవసరం. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎవల్యూషన్ అసిస్టెంట్ - 1.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్లకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

★ చివరి తేదీ: ***24 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.sscsr.gov.in**

అయిదేళ్లలోపు చిన్నారులకు ఆధార్ నమోదు

ఒంగోలు మంగమూరురోడ్డు: అయిదేళ్లలోపు చిన్నారులందరికీ తల్లిదండ్రులు తప్పనిసరిగా ఆధార్ నమోదు చేయించాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మీదుర్గ కోరారు. ఒంగోలు రామ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రం వద్ద సోమవారం ఉదయం ఆధార్ నమోదు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకూ 49శాతం చిన్నారులకు మాత్రమే ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తయిందన్నారు. మిగిలిన వారు కూడా త్వరితంగా నమోదు చేసుకోవాలన్నారు. సెప్టెంబరు నెలాఖరు కల్లా ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు వీలుగా జిల్లా మొత్తం మీద 30 మంది శిక్షణ పూర్తి చేసుకున్న సిబ్బంది పని చేస్తున్నట్లు తెలిపారు. సులోచన, ప్రమోద్‌కుమార్, వందనం, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఆధార్ నమోదును ప్రారంభిస్తున్న ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మీదుర్గ

ఆరుగురు ఉద్యోగులకు రివర్షన్

ఒంగోలు మంగమూరురోడ్డు, న్యూస్‌టుడే: స్త్రీ, శిశు అభివృద్ధి సంక్షేమ శాఖలో ఆరుగురు ఉద్యోగులను రివర్షన్(పదోన్నతికి ముందున్న హోదాకు) చేస్తూ ఆ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు పి.వి. శ్రీనివాస్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2004లో జరిగిన అక్రమ పదోన్నతులపై సమగ్ర విచారణ జరిపిన అనంతరం ప్రభుత్వం ఈ మేరకు చర్యలు తీసుకుంది. ప్రకాశం జిల్లాలో టైపిస్ట్‌గా విధులు నిర్వర్తిస్తూ పదోన్నతి పొందిన సయ్యద్ అబ్దుల్ ఆఫీజ్, ఎస్.అన్నమ్మ, గుంటూరు జిల్లాకు చెందిన బి.రవికుమార్, సీహెచ్.అరుణ, నెల్లూరు జిల్లాకు చెందిన ఎ.వి.సుబ్బయ్య, ఎన్.గిరిధర్ రివర్షన్ పొందిన వారిలో ఉన్నారు. ఆరుగురిలో ఇప్పటికే ముగ్గురు ఉద్యోగ విరమణ పొందారు. ఇలా ఉద్యోగ విరమణ పొందిన వారి నుంచి ఆయా వేతనాన్ని బట్టి రావాల్సిన మొత్తాన్ని తిరిగి వసూలు చేయనుంది. అక్రమ పదోన్నతులు పొందిన మరో 76 మందిపైనా త్వరలోనే వేటు పడనుంది. ఈ మేరకు మూడు జిల్లాల ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయాలకు ఉత్తర్వులు పంపినట్లు సంయుక్త సంచాలకులు తెలిపారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?,08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది (శ్రీకాంత్, రచన).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా బటర్ కర్రీ' మీచేతివంట 'వాల్‌నట్ బ్రౌనీ', 'తందూరీ ఆలూ', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ మంచూరియా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్

01:15 టాప్స్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 సినిమా చూపిస్త మావ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 హంగామా

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 నా షో నా ఇష్టం రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)

డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)

యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)

గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)

అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)

హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)

ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)

జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)

బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)

విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)

హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీ కృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), **రాత్రి**: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో –** ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు –** పాల కాయలు & మంగ్రై అగ్రి, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు –** పాల రొట్టె, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) –** స్పైసీ మింట్ పాప్‌కార్న్, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - ఆకాకరకాయ పులుసు, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజుంబు, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ –** కార్న్ అండ్ స్పినాచ్ సూప్, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - బెండకాయ సలాడ్, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) –** బర్మెస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగ్రై, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - పూల్ మఖనీ కర్రీ, **మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ –** రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, **మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ –** కొబ్బరి పులావ్, **మ.2.30: చోటా షెఫ్ –** టెంకాయ పొంగణాలు, **మ.3.30: ఆహారవీధిలో –** ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.5.15:** స్నాక్స్ - తీపి ఉండ్రాళ్ళు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా,** 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: **శ్రీ సిద్ధి వినాయక మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**,10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 29-08-2017

(SVBC) **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభో దయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 అలిమేలు మంగ చరితం - నృత్యరూపకం, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 లక్ష్మీ తిరుపతమ్మ కథ, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం - శ్రీనివాసగద్యం - హనుమాన్ చాలీసా, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర 09-30 దేవీసప్తసతి - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

(భక్తి TV) **ఉదయం:** 06-00 శ్రీలలితా సహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 కనకధారస్తోత్రం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11.00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్‌చాలీసా, 06-00 శ్రీలలితా సహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృత కలశం, 08-00 మహాగణపతిం (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై.. జై.. గణేశా, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

(Zee) **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: **ఇద్దరమ్మాయిలతో,** 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: **బుజ్జిగాడు.**

(maa) **ఉదయం:** 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: **శ్రీరామదాసు, మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమ పువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: **నీకు నేను నాకు నువ్వు, సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

(GEMINI) **ఉదయం:** 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది,** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: **బిల్లా,** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్.

(HBO) **ఉదయం:** 06-40 రష్ అవర్ 2, 08-25 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 10-26 బ్రూస్ లీ : ది లెజెండ్, **మధ్యాహ్నం:** 11-59 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-28 ది ఇటాలియన్ జాబ్, **సాయంత్రం:** 04-26 వెల్‌కమ్ టు ది జంగిల్, 06-15 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్, **రాత్రి:** 09-00 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 10-54 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్.

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. సోయా చిక్కుడును నష్టపరుస్తున్న పొగాకు లద్దెపురుగు - నివారణ
2. పాల నాణ్యత పెంచే చర్యలు
3. క్యాబేజి సాగు వివరాలు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

రైతేరాజు

జైకిసాన్‌లో... (ఆంధ్ర ప్రదేశ్) నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. కరువు జిల్లాలో ఉద్యాన వెలుగులు నవీన విధానాలపై ప్రకాశం రైతుల ఆసక్తి
2. పల్నాడులో సుబాబుల్ విస్తరణ గత్యంతరం లేదంటున్న సాగర్ ఆయకట్టుదారులు

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

మినుములో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు

మినుమును వర్షాకాలం, చలికాలం, వేసవిలోనే కాక రెండు కాలాల మధ్య కూడా సాగు చేస్తున్నారు. చెరకు, పత్తి, పెసర, సోయా, వేరుశనగ, మామిడి, నిమ్మ జాతి పండ్ల తోటల్లో తొలి దశలో అంతర పంటగా మినుమును సాగు చేయడం ద్వారా భూసార పరిరక్షణతోపాటు మంచి దిగుబడి సాధించవచ్చు. మినుములో పాటించాల్సిన సస్యరక్షణ చర్యలను మండల వ్యవసాయాధికారి షేక్షావలి తెలిపారు.

చీడలు

కాండపు ఈగ: లార్వా దశ పురుగు కాండంలోకి చేరి తినటం వలన మొక్క ఎండిపోతుంది. ఎక్కువగా తొలకరి పంటపై ఆశిస్తుంది. దీని నివారణకు మోనోక్రోటాఫాస్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

మరుకా మచ్చల పురుగు: ఇది మొగ్గ, పూత, పిందె దశల్లో ఆశించి ఎక్కువ నష్టం కలిగిస్తుంది. పూత దశలో పూలను గూడుగా చేసి లోపలి పదార్థాలను తింటుంది. కాయలు తయారయ్యేటప్పుడు కాయలను దగ్గరకు చేర్చి గూడుగా కట్టి కాయలకు రంధ్రం చేసి లోపలి గింజలను తినటం వలన పంటకు ఎక్కువ నష్టం కల్గిస్తుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లేదా నొవాల్యురాన్ 1 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

తెల్లదోమ: ఈ పురుగులు ఆకుల్లోని రసాన్ని పీలుస్తాయి. అంతేకాక ఎల్లోమొజాయిక్ వైరస్ వ్యాధిని కూడా వ్యాప్తి చేస్తాయి. వీటి నివారణకు 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. మిథైల్ డెమెటాన్ లేదా ట్రైజోఫాస్ 2 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

పొగాకు లద్దె పురుగు: ఈ పురుగులు ఆకుల్లో పచ్చని పదార్థాన్ని గీరి తినటం వలన ఆకులు తెల్లగా కనిపిస్తాయి. ఆకులకు రంధ్రాలు చేసి ఆకులను పూర్తిగాను, పువ్వులను పిందెలను కూడా తింటాయి. ఈ పురుగులు రాత్రిపూట ఎక్కువగా తింటూ, పగలు మొక్కల మొదళ్లలోను, భూమి నెర్రెలలోను చేరుతాయి.



మినుము ఆకుపై లద్దెపురుగు



కాయపై మరుకా మచ్చల పురుగు

నివారణకు..

గుడ్ల సముదాయాలను ఏరివేయాలి. జల్లెడగా మారి పిల్ల పురుగులతో ఉన్న ఆకులను ఏరి కాల్చివేయాలి. ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసి పురుగు ఉధృతిని గమనించాలి.

ఎకరాకు ఎన్.పి.వి. 200 ఎల్.ఈ. ద్రావణాన్ని సాయకాలం వేళ పిచికారి చేయాలి.

పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు పొలంలో విషపు 'ఎర' ముద్దల్ని వెదజల్లాలి. ఎకరాకు మోనోక్రోటాఫాస్ 500 మి.లీ లేదా క్లోరిఫైరిపాస్ 500 మి.లీ., 5 కిలోలు తవుడు, ఆర కిలో బెల్లం పరిపడ నీరు కలిపి చిన్న ఉండలుగా చేసి సాయంత్రం సమయంలో వెదజల్లాలి.

తెగుళ్లు..

ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు సోకిన ఆకులపై చిన్న చిన్న గుండ్రని గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. అనుకూల వాతావరణ పరిస్థితుల్లో పెద్ద మచ్చలు వలయాకారంగా మారుతాయి. దీంతో ఆకులు ఎండి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 2.5 గ్రాములు మాంకోజెబ్ లేదా 3 గ్రా. కాపర్ అక్సీక్లోరైడ్‌ను 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు ఆశించిన మొక్కలు వడలి, ఎండిపోతాయి. పంటకు అధిక నష్టం కలుగుతుంది. ఈ తెగులు భూమిలో ఉన్న శిలీంధ్రం ద్వారా వ్యాపిస్తుంది. కాబట్టి పంటపై మందులు వాడి నివారిండం లాభసాటి కాదు. ఈ తెగులును తట్టుకొనే రకాలను ఎంపిక చేసి సాగుచేయాలి. పంట మార్పిడి చేసుకోవాలి.

పక్షికన్ను తెగులు (ఆంత్రాక్నోస్): ఈ తెగులు సోకిన ఆకులపై లేత పసుపు రంగు అంచులతో కూడిన చిన్నచిన్న గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ఈ తెగులు నివారణకు 3 గ్రాములు కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణాన్ని 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

తుప్పు లేదా కుంకుమ తెగులు: పైరు పూత దశలో ఈ తెగులు లక్షణాలు కనిపిస్తాయి. ఆకు ఉపరితలంపైన లేత పసుపు వర్ణం గల గుండ్రని చిన్న మచ్చలు ఉంటాయి. తర్వాత కుంభాకృతితో కూడిన గుండ్రని మచ్చలు కుంకుమ/తుప్పు రంగును పోలి ఉంటాయి. ఈ తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రా. మాంకోజెబ్ + 1 గ్రా. బైలటాన్ కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. **– న్యూస్‌టుడే, హాలహర్వి**

పంట నవ్విస్తే.. ధర ఏడిపిస్తోంది...



విరగ కాసిన బొప్పాయి కాయలను చూపుతున్న రైతు వెంకటరెడ్డి

వెలిగండ్ల, న్యూస్‌టుడే

కర్షకులు అహర్నిశలు కష్టించి పంటలు సాగు చేస్తున్నారు. తీరా పంట చేతికి వచ్చే సమయానికి ధరలు లేకపోతున్నాయి. దీంతో ఉద్యాన పంటల రైతులు ఆర్థికంగా కుదేలవుతున్నారు. మండలంలోని హుస్సేన్‌పురం పంచాయతీ పరిధిలోని తమ్మినేనిపల్లిలో కర్నాటి వెంకటరెడ్డి అనే రైతు తనకున్న మూడు ఎకరాల పొలంలో ఒకటిన్నర లక్షల రూపాయలతో బొప్పాయి పంటను సాగు చేశారు. పంట చేతికి వచ్చే సమయంలో టన్ను రూ.8 వేలు ఉండగా తీరా రెండు కోతల తర్వాత రూ.5 వేలకు దిగజారింది. పంటను వ్యాపారులు కొనుగోలు చేయడానికి రావటం లేదు. దీంతో చెట్లకే కాయలు పండి పోయాయి. విధి లేని పరిస్థితుల్లో పొలంలోనే పారపోస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల్లోనూ నానా అవస్థలు పడి సాగు చేశారు. దిగుబడులు మంచిగా వచ్చి ఆనందించే లోపే.. ధర లేక ఇబ్బంది పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ధర లేక చెట్ల పైనే పండి పోవడంతో పొలంలో పారబోసిన కాయలు

మినుము పంటను దున్నేస్తున్నారు

పూత దశలో ఎండిన 300 ఎకరాల పంట
రూ.33 లక్షల పెట్టుబడులు నేలపాలు



దున్నేసిన మినుము చేను

అనుములవీడు, గంగంపల్లి (రాచర్ల) న్యూస్‌టుడే

మండలంలో జూన్ నెల ప్రారంభంలో కురిసిన వానలను నమ్ముకుని వేసిన 300 ఎకరాల్లో మినుము పంట చేతికి దక్కకుండా పోయింది. జూన్ తరువాత ఇటీవలే వానలు పడ్డాయి. అంతకు ముందు నీటితడులు ఇవ్వలేని స్థితిలో పైరు సరిగా ఎదగలేదు, ఎదిగినా 60 రోజుల వయస్సు పైరు పూత దశలో తడులు లేక వాడిపోయింది.

మండలంలో రాచర్ల, అనుములవీడు, గంగంపల్లి, సత్యవోలు, గౌతవరం రంగారెడ్డిపల్లి తోపాటు పలు గ్రామాల్లోని వెయ్యి ఎకరాల్లో ఖరీఫ్ మినుము వేశారు. వానల్లేక బోర్లలో భూగర్భ జలం ఎండిపోవడం వల్ల గత 15 రోజులుగా రాచర్ల, గంగంపల్లి, అనుములవీడు గ్రామాల్లో 200 ఎకరాల్లో మినుము పైరును రైతులు దున్నేశారు. నాలుగు రోజులుగా వర్షాలతో దుక్కులను నిలిపేశారు. భూమి ఆరిన వెంటనే మరో వంద ఎకరాల్లో పంటను దున్ని వేయనున్నట్లు రైతులు చెప్పారు. మరో పంటను వేసుకోవాలని యోచిస్తున్నారు.

ఎకరాకు రూ. ॥ వేల పెట్టుబడి

దుక్కులు, సేద్యాలు రూ.4 వేలు, విత్తనాలు రూ.1,500, ఎరువులు రూ.2వేలు, పురుగుమందులు రూ.2వేలు, కూలి ఖర్చు రూ.వెయ్యి... మొత్తం మీద ఎకరానికి రూ.10 వేల- రూ.11 వేలు ఖర్చు చేశారు. ఇలా 300 ఎకరాలకు సుమారు రూ. 33 లక్షల మేర రైతులు పెట్టుబడులు కోల్పోవలసి వచ్చింది. అదే కౌలు రైతులైతే ఎకరానికి రూ.5 - రూ.7 వేలు అదనపు నష్టం ఉంటుంది. ఖర్చవుతుంది..

ఉన్నతాధికారులకు నివేదిస్తాం

-షేక్ మహబూబ్ బాషా, వ్యవసాయాధికారి

రాచర్ల మండలంలో మినుము పైరు దెబ్బతింది. ఈ పంట నష్టం అంచనాలు వేయాలని ఎలాంటి ఆదేశాలు రాలేదు. మండలంలో సుమారు 300 ఎకరాలలో మినుము పైరు దెబ్బతిందని ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తాం. రైతుల పంట నష్టం వివరాలు సేకరించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందగానే పంట నష్టం జాబితాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిస్తాం.

రూ. 30 వేల నష్టం

- మీనిగె సుబ్బారెడ్డి, గంగంపల్లి, రైతు



2.5 ఎకరాల్లో మినుము వేశా. ఇందుకు రూ.30 వేల పెట్టుబడి పెట్టాను. పైరు పూత దశలో వర్షాభావంతో ఎదుగుదల లోపించి కాపు రాలేదు. దీంతో పెట్టుబడి మొత్తం కోల్పోయాను. మొత్తం పంటను దున్ని వేశాను. రబీలో శనగ వేసేందుకు సిద్ధమవుతున్నా.

ప్రభుత్వం ఆదుకోవాలి

- సయ్యద్ చిన్నమౌలాలి, అనుములవీడు



రెండెకరాల్లో మినుము వేశా. మా గ్రామంలో 200 ఎకరాల్లో మినుము వేయగా మొత్తం దెబ్బతింది. ఇప్పటికే వంద ఎకరాల పంట దున్నివేశారు. వాన చమ్మ ఆరిన వెంటనే మిగిలిన మినుము చేనును దున్నేయనున్నారు. ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి పెట్టుబడి రాయితీ అందించాలి.



వర్షాభావానికి పనికిరాకుండా పోయిన మినుముపైరు



గ్రేడింగ్ చేసి ట్రేలలో సిద్ధం చేసిన మామిడి కాయలు

పునాస మామిడికి
ధరాఘాతం...

దళారులు, వ్యాపారుల కుమ్మక్కు
గిట్టుబాటు ధర లేక రైతుల విలవిల

ఉలవపాడు, న్యూస్‌టుడే

ఆరుగాలం శ్రమించి పండించిన రైతులు మార్కెట్ మాయాజాలంలో చిక్కి నష్టపోక తప్పడం లేదు. దళారులు, వ్యాపారులు కుమ్మక్కు కావడంతో వ్యవసాయ ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర రావటం లేదు. ఇప్పుడు పునాస మామిడిదీ ఇదే పరిస్థితి. ఉలవపాడు మామిడితో పాటు పునాస రకానికీ పెట్టింది పేరు. ఈ ఏడాది తోటల్లో దిగుబడి తక్కువుగా ఉన్నప్పటికీ.. మార్కెట్లో దళారులు, వ్యాపారుల కుమ్మక్కు కావడంతో రైతుల ధరల విషయంలో ఆటుపోట్లను ఎదుర్కొంటున్నారు. తోటల్లో దిగుబడి తక్కువగా ఉన్నా ధరలను నియంత్రించడంతో రైతులు సగానికి సగం నష్టాల బాటపట్టారు.

నానాటికీ దిగజారిన ధరలు...

పునాస రకం మామిడి ఉలవపాడు నుంచి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు, చెన్నై, కేరళ రాష్ట్రాలకూ ఎగుమతి అవుతాయి. సెప్టెంబరు నెల మొదటి వారంలో కేరళలో ఓనం పండుగ ఉంటుంది. దీంతో ఇక్కడి పునాసకు అక్కడ మంచి గిరాకీ ఉంటుంది. గత సంవత్సరం ఇదే రోజుల్లో కిలో రూ. 70 నుంచి రూ.80 మధ్య పలికింది. చివరిలో రూ.85కు కూడా కొనుగోలు చేశారు. కానీ ప్రస్తుత సంవత్సరం దళారులు, వ్యాపారులు కుమ్మక్కయ్యారు. దీంతో ధరలు పలకడం లేదు. వారం రోజుల కిందట రూ. 50లు పలికిన ధరను దిగజార్చి రూ.40లు చేశారు. ఈ క్రమంలో కేరళకు చెందిన కొందరు వ్యాపారులు ఇటీవల ఉలవపాడు వచ్చారు. అయితే ధరల విషయంలో ఇక్కడి వ్యాపారులు, దళారులు కుమ్మక్కు కావడంతో వారు ఎలాంటి కొనుగోళ్లు చేపట్టకుండా మూడు రోజులపాటు ఉండిపోవాల్సి వచ్చింది. ఓనం పండుగ సమీపిస్తున్నప్పటికీ.. ధరలు మాత్రం కిలో రూ.40లు నుంచి రూ.43, రూ.45లు మాత్రమే పలుకుతోంది. ఈ ఏడాది దిగుబడి ఆశించినంతగా లేదు. దీంతో మంచి ధరలు పలుకుతాయని ఆశించారు. అయితే దళారులు, వ్యాపారులు మార్కెట్‌ను నియంత్రించడంతో రైతులు దిగి రాక తప్పలేదు. ఓనం పండుగ సమయంలోనే ఈ రకం మామిడికి మంచి డిమాండ్ ఉండి ధరలు పలుకుతాయి. ఆ తర్వాత తగ్గుముఖం పడతాయి. అయితే ముందుగానే వీటిని నియంత్రించడంతో రైతులు నష్టపోతున్నారు.



ఎగుమతికి సిద్ధంగా మామిడి కాయల బస్తాలు

గ్రానైట్ రవాణాకు రైట్ రైట్!

రాత్రి వేళల్లో అక్రమ తరలింపు... తనిఖీ కేంద్రాలు పనిచేసేది పగలు

గ్రానైట్ రాళ్లు, స్లాబుల అక్రమ రవాణాను నియంత్రించేందుకు ఏర్పాటుచేసిన తనిఖీ కేంద్రాలు ఉన్నా లేనట్టుగా తయారయ్యాయి. పేరుకు వీటిని ఏర్పాటు చేసినా తనిఖీలు తూతూమంత్రమే. ఇప్పటికీ అడ్డదారుల్లో గ్రానైట్ వాహనాలు దర్జాగా సాగిపోతున్నాయి. అప్పడప్పుడూ ఇతర ప్రాంతాల్లో చేపట్టిన తనిఖీల్లో అవి పట్టుబడుతుండడం చూస్తే... ఇక్కడి కేంద్రాలు ఎంత సమర్థంగా పనిచేస్తున్నాయో అర్థమవుతోంది. కృష్ణా జిల్లా మైలవరం మండలం మెర్సుమిల్లిలో జిల్లాకు చెందిన మూడు గ్రానైట్ వాహనాలను విజిలెన్స్ అధికారులు ఆదివారం పట్టుకోవడమే ఇందుకు నిదర్శనం.

–న్యూస్‌టుడే, ఒంగోలు

చీమకుర్తి ప్రాంతంలోని గ్రానైట్ క్వారీలు, పరిశ్రమల నుంచి తగిన వేబిల్లులు లేకుండా తరలిపోతున్న గ్రానైట్ రాళ్లు, స్లాబుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు... భూగర్భ గనుల శాఖ ఆధ్వర్యంలో కొద్ది నెలల క్రితం రెండు ప్రాంతాల్లో తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు చీమకుర్తి పట్టణ శివారు కారుమంచి మేజరు, యల్లయ్యనగర్‌లో వీటిని ఏర్పాటు చేసినా... కనీస స్థాయిలో సిబ్బందిని నియమించకపోవడంతో పెద్దగా ఫలితం ఉండడం లేదు. ఆయా కేంద్రాల వద్ద ఇప్పటి వరకు కనీసం బోర్డులు కూడా పెట్టలేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సాధారణంగా తనిఖీ కేంద్రాల వద్ద సిబ్బంది బయట ఉండి అటుగా వెళ్లే వాహనాలను ఆపి బిల్లులను పరిశీలిస్తుంటారు. ప్రస్తుతం చీమకుర్తి ప్రాంతంలోని కేంద్రాల వద్ద అందుకు భిన్నంగా తనిఖీలు జరుగుతున్నాయి. ఎవరైనా వాహనదారులు తమంతట తాముగా వాహనాలు నిలిపితే... సిబ్బంది బయటకు వస్తూ తనిఖీలు చేపడుతున్నారు. ఆయా కేంద్రాలను 'న్యూస్‌టుడే' సందర్శించిన సమయంలో ఈ దృశ్యం కనిపించింది. ఈ తనిఖీలైనా రాత్రి ఎనిమిది గంటల వరకే ఉంటాయి. ఆ తర్వాత ఇక్కడ సిబ్బందే ఉండరు. ఇతర ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడుతున్న వాహనాలు... చీమకుర్తి ప్రాంతంలోని కేంద్రాల డొల్లతనాన్ని తేటతెల్లం చేస్తున్నాయి.



సిబ్బంది జాడ లేని చీమకుర్తి సమీపంలోని తనిఖీ కేంద్రం



భారీ వాహనాల రాకపోకలతో రహదారిలో ఏర్పడ్డ గొయ్యి



యల్లయ్యనగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రం

ఛిద్రమవుతున్న రహదారులు...

గ్రానైట్ అక్రమ రవాణా అంతా గ్రామీణ మార్గాల మీదుగా సాగుతోంది. సాధారణంగా గ్రామీణ ప్రాంత రహదారులను ఇరవై నుంచి ముప్పై టన్నుల సామర్థ్యం మేర నిర్మిస్తుంటారు. అంతకు రెట్టింపు బరువులతో భారీ వాహనాలు తరలుతుండడంతో... ఆయా రహదారులు రూపు కోల్పోతున్నాయి. చీమకుర్తి నుంచి ఆర్.ఎల్.పురం, పులికొండ, రావిపాడు, బూసరపల్లి మీదుగా పిడతలపూడి వెళ్లే రోడ్డు ఈ కారణంగానే గోతుల మయంగా మారింది. పల్లామల్లి, నేకునంబాదు, దొడ్డవరం గ్రామాల మధ్య రోడ్డుదీ ఇదే పరిస్థితి. దీంతో చిన్న వాహనదారులు ఇటుగా రాకపోకలకు నానా అవస్థలు పడుతున్నారు.

మూడేళ్లలో పదికి పైగా ప్రమాదాలు...

చీమకుర్తి, పల్లామల్లి, నేకునంబాదు, దొడ్డవరం రహదారిలో అక్రమంగా రాకపోకలు సాగిస్తున్న భారీ వాహనాల కారణంగా గత మూడేళ్లలో పదికి పైగా పెద్ద ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. రాళ్లతో వెళ్తున్న లారీ ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో నేకునంబాదుకు చెందిన పి.సురేష్ అనే యువకుడు దుర్మరణం పాలయ్యాడు. చంద్రపాడుకు చెందిన రామకృష్ణ, నేకునంబాదుకి చెందిన మరో యువకుడు క్షతగాత్రులయ్యారు. ఆయా ప్రమాదాల్లో ఇతర ప్రాంతాలకు చెందినవారు ఎక్కువగా క్షతగాత్రులయ్యారు. భారీ వాహనాలు, గోతుల కారణంగా చోటుచేసుకున్న చిన్నచిన్న ప్రమాదాలకు లెక్కేలేదు. ఇరుకు మార్గాల్లో భారీ వాహనాలపై తరలుతున్న గ్రానైట్ బండలు ఎక్కడ దొర్లిపడి ప్రమాదాలు చోటు చేసుకుంటాయోనని ఆయా గ్రామాల వారు నిత్యం ఆందోళన చెందుతున్నారు. కొందరు స్థానికులు ఇలాంటి వాహనాలను అడ్డుకుని సంబంధిత శాఖల అధికారులకు సమాచారం ఇస్తున్నా... వారి నుంచి తగిన స్పందన ఉండడం లేదని నేకునంబాదుకు చెందిన చిరంజీవి రాజు తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.

నేకునంబాదులో ప్రమాదకరంగా వెళ్తున్న రాళ్ల లారీ



సాధారణంగా గ్రానైట్ అక్రమ రవాణా రాత్రి వేళల్లోనే ఎక్కువగా సాగుతుంది. దీనిని నియంత్రించేందుకు చీమకుర్తి, యల్లయ్యనగర్‌లో ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాలు మాత్రం రాత్రి ఎనిమిది గంటల వరకే పనిచేస్తున్నాయి. అదీ తగినంత మంది సిబ్బంది లేకుండానే ఇవి నడుస్తున్నాయి.

చీమకుర్తి నుంచి పాటిమీదపాలెం, పల్లామల్లి, నేకునంబాదు, దొడ్డవరం మీదుగా మద్దిపాడు; చినరావిపాడు, బూసరపల్లి, రామచంద్రాపురం, మద్దులూరు, కొండపి, కామేపల్లివారిపాలెం తదితర గ్రామాల మీదుగా అధిక బరువుతో గ్రానైట్, కంకర రవాణా చేసే లారీలు తరలిపోతున్నాయి.

ఆయా గ్రామీణ రహదారుల మీదుగా ప్రమాదకరంగా వెళ్లే గ్రానైట్ వాహనాలను కొందరు స్థానికులు అప్పుడప్పుడూ అడ్డుకుని అధికారులకు సమాచారం ఇచ్చినా... సంబంధిత అధికారులు తగిన విధంగా స్పందించడం లేదు.


ఛిద్రమైన నేకునంబాదు- దొడ్డవరం రహదారి



నియంత్రించక పోతే నష్టమే...

అడ్డదారుల్లో తరలిపోతున్న గ్రానైట్, కంకర అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయకపోతే... ప్రభుత ఆదాయానికి గండిపడడం మాట అటుంచితే, ఆయా మార్గాల్లో రహదారి భద్రత ప్రశ్నార్థకంగా మారుతుంది. ఇప్పటికే చీమకుర్తి పరిసర గ్రామాల్లోని చాలా దారులు ఛిద్రమయ్యాయి. ప్రమాదాల్లో పలువురు మృత్యువాత పడగా చాలా మంది గాయపడ్డారు. కొన్ని చోట్ల రైతులు తమ పొలాలకు వెళ్లలేని దుస్థితి. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు స్పందిచాల్సి అవసరం ఉంది. చీమకుర్తి, యల్లయ్యనగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాలను సమర్థంగా రోజులో 24 గంటలూ పనిచేసేలా చూస్తే... అన్ని విధాలా ప్రయోజనం చేకూరుతుంది. ఈ దిశగా భూగర్భ గనుల శాఖ, పోలీసు వారితో పాటు సంబంధిత అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టాల్సి ఉంది.

ఆదమరిస్తే ఆపదే...!



పొదిలి మండలం పాములపాడు - గొల్లపల్లి గ్రామాల మధ్య రహదారి పరిస్థితి ఇది. ఇటీవలి వర్షాలకు ఇక్కడి చప్టాకు ఇలా రంధ్రాలు పడ్డాయి. నిత్యం జనం తిరుగాడే మార్గం కావడంతో అంతా ఇబ్బంది పడుతున్నారు. ఆ ప్రాంతాల రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు ఇదే ఆధారం. వాహన చోదకుల అవస్థలు వర్ణనాతీతం. శనివారం రాత్రి ఇటుగా వచ్చిన ఓ ద్విచక్ర వాహనం ఈ గోతిలో పడింది. అటుగా వెళ్లే వారు గమనించి బండిపై ఉన్న వారిని కాపాడారు. సమస్య పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పాములపాడు (పొదిలి గ్రామీణం)



జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనృసింహస్వామి దేవాలయాల్లో మంగళవారం ప్రత్యేకపూజలు జరగనున్నాయి. అనూరాధ నక్షత్రం. అష్టమి తిథి. స్వామి, అమ్మవార్లకు ప్రీతిపాత్రమైన వారం. ఉదయం ఆరు గంటలకు అభిషేకం, మధ్యాహ్నం, 1.00 నుంచి 1.30 గంటల వరకు పంచహారతులు, 1.30 నుంచి 2.00 వరకు స్వల్ప విరామం ఉంటుంది. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ఆలయశుద్ధికి దర్శనాలు నిలిపివేస్తారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లకు పల్లకీ సేవ, నగరోత్సవం నిర్వహిస్తారు. రాత్రి 7.00 నుంచి 7.45 గంటలకు ప్రదోషకాలార్చన అనంతరం ఆలయ తలుపులు మూసివేస్తారు. నిత్యాన్నదాన పథకం ద్వారా 150 మంది భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు వేదపండితులు వంగల హరి శంకరావధాని తెలిపారు. షిర్డీ సాయి బాబా మందిరంలో అన్నదానం చేస్తారు.

– న్యూస్‌టుడే, శింగరకొండ (అద్దంకి)